నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అన్నమయ్య
ఆదివారం | 30 నవంబర్ 2025
పేజీలు 8





# మదనపల్లిపై ఆశల పల్లకి




* ప్రజల ఆకాంక్షలు నెరవేరిన వేళ * ఎన్నో ఏళ్ల కల నెరవేరిన వేళ * ఇచ్చిన మాట నిలబెట్టుకున్న వేళ

* కూటమికి లాభమా నష్టమా * అంచనాలు నిలబడేనా * గత ఫలితాలు ఏం చెబుతున్నాయి?

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే మదనపల్లి జిల్లా కేంద్రం చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో పాటు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం అన్నమయ్య జిల్లా నుండి ప్రత్యేక జిల్లాగా మదనపల్లి నీ ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఈ ఏర్పాటుతో ఎన్నో ఏళ్లుగా మదనపల్లి ప్రజలు ఎదురుచూస్తున్న అద్భుత ఘట్టం నెరవేరడం ఒకఎత్తు అయితే, ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారనే మంచి పేరు కూటమి ప్రభుత్వానికి మదనపల్లి ప్రాంతంలో వచ్చింది. అయితే ఏ నాయకుడైనా తను చేసే ఏ కార్యక్రమమైనా తమ ప్రభుత్వానికి పార్టీకి ఎంతోకొంత మేలు జరిగేలా ఆశించడం సర్వసాధారణం. మరి మదనపల్లి జిల్లా ఏర్పాటుతో కూటమి ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో ఎటువంటి మేలు జరుగుతుందో వేచి చూడాల్సిందే

# కూరగాయలు కొనలేం.. తినలేం

- కొండెక్కిన కూరగాయల ధరలు
- పప్పు ధాన్యాలది కూడా అదే పరిస్థితి
- పచ్చడి మెతుకులే పరమాన్నం అయిన వేళ
- మధ్య తరగతికి కరువైన మందహాసం
- రైతులకు దక్కేది ఆ నాలుగు రూపాయలు
- దళారులు, వ్యాపారులదే రాజ్యం
- చోద్యం చూస్తున్న సంబంధిత శాఖల అధికారులు

అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్

ప్రతి సంవత్సరం ఏఏ నెలల్లో కూరగాయలు ధరలు పెరుగుతాయో ఉద్యాన, మార్కెటింగ్ శాఖ అధికారులకు తెలుసు. అయినా ప్రతి సంవత్సరం వారు సరైన చర్యలు తీసుకోవడంలో విఫలం అవుతూనే ఉంటారు. రూ.500 కాగితం తీసుకుని కూరగాయల మార్కెట్కు వెళ్తే పట్టుమని నాలుగు కేజీల కూరగాయలకు కూడా కరువే. ప్రతి కూరగాయ రూ.100 పైన పలుకుతుండడం, పప్పు ధాన్యాలు, నూనెల ధరలు కూడా పెరగడంతో సామాన్య, మధ్య తరగతి ప్రజలకు పచ్చడి మెతుకులే పరమాన్నంగా తయారయ్యాయి. ప్రజల జేబులు ఖాళీ అవుతున్నాయి. అదే విధంగా చికెన్, మటన్‌తో పాటు మాంసాహార ధరలు కూడా పెరగడంతో



సామాన్య ప్రజల పరిస్థితి దీనంగా మారింది. నిన్న మొన్నటి దాకా కేజీ రూ.50 పలికిన వంకాయ, బెండకాయలు ప్రస్తుతం రూ.100 పైన పలుకుతున్నాయి. రెండు నెలల క్రితం కొన్ని రకాల కూరగాయలను గిట్టుబాటు ధర లభించడం లేదని రైతులు రోడ్లలో పారబోశారు. ఇప్పుడు చూస్తే వాటి ధర ఆకాశంలో ఉండి సంవత్సరాలు గడుస్తున్నాయి.. ప్రభుత్వాలు మారుతున్నాయి. ఎందుకు ఇటువంటి పరిస్థితి ఎదురవుతుందో, అందుకు ఎటువంటి చర్యలు తీసుకోవాలో లక్షలాది రూపాయల జీతాలను కార్యాలయాల్లో కూర్చుని

మిగతా 2లో




# బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ భరోసా

-పుల్లంపేట మండలంలో సి. యం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

-హాజరైన ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ముక్కా వరలక్ష్మమ్మ

**పుల్లంపేట,మేజర్ న్యూస్:** అనారోగ్యంతో డబ్బులు ఖర్చు చేసుకొని ఆర్థిక బాధపడుతున్న పేద ప్రజలకు, ముఖ్యమంత్రి సహాయనిధి భరోసా అందిస్తుందని, సీఎంఆర్ఎఫ్ ద్వారా వచ్చిన చెక్కులను రైల్వే కోడూరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆరవ శ్రీధర్ మరియు రైల్వేకోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ముక్కారూపానంద రెడ్డి సతీమణి తెలుగుదేశం నాయకురాలు ముక్కా వరలక్ష్మమ్మ స్వయంగా బాధితులు ఇంటి వద్దకే వెళ్లి చెక్కులను పంపిణీ చేశారు. టి.కమ్మపల్లి పంచాయితీ చెందిన గుండపనేని వెంకటేశ్వర్లు 40,000 రూపాయలు,నాగినేని వెంకటయ్య నాయుడు 25,166 రూపాయలు కాపర్ల వెంకట సుబ్బమ్మ 32028 రూపాయలు, ఎగువ రెడ్డిపల్లి గ్రామానికి చెందిన కుప్పాల సుమంత్ 59800రూపాయలు, రంగంపల్లి పంచాయతీ గొల్లపల్లి కి చెందిన గాడి వెంకటసుబ్బారెడ్డికి 64041

మిగతా 2లో





## ఆగని మద్యం బెల్ట్ షాపుల నిర్వహణ

**వీరబల్లి మేజర్ న్యూస్:** వీరబల్లి మండలంలో 12 పంచాయతీలు ఉన్నాయి. అలాగే ప్రతి గ్రామంలోనూ మద్యం బెల్ట్ షాపులు జోరు అందుకున్నాయి. కాగా అవినీతికి మరిగిన ఎక్సైజ్ శాఖ అధికారులు, వారే దగ్గరుండి ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి, మద్యం బెల్టు షాపులను నిర్వహిస్తున్నారు. నిర్వాహకులు నుండి నెల మామూళ్లు అందుకొని, విచ్చలవిడిగా బెల్ట్ షాపులను పెంచి పోషిస్తున్నారు. ఓ నిర్వాహకుడిని అడిగితే అధికారులే పర్మిషన్ ఇచ్చారని చెబుతున్నారు. అంటే ఎంత బరితెగింపు అధికారులు వ్యవహరిస్తున్నారు తెలుసుకోవచ్చు. బెల్ట్ షాపులో నిర్వహణను కట్టడి చేయాల్సిన అధికారులు ఇలా అవినీతి ఊబిలో పడడం, ఎంతవరకు సమంజసం అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రజలకు దాహార్తి తీర్చే నిత్యవసర తాగునీరు కొరత ఉంటుందేమో గానీ, గ్రామాల్లో మద్యం నిల్వలు లేని ప్రాంతం, కొరత లేని గ్రామాలు లేవనే చెప్పాలి. ఎక్స్ఛేంజ్ శాఖలో మామూళ్ల మత్తు-మైకంలో ఇలా గ్రామీణ వ్యవస్థను చిన్న బిన్నం చేస్తున్న ఎక్స్ఛేంజ్ శాఖ మద్యం బెల్ట్ షాపులతో నిర్వాహకులు పెంచి ప్రార్థిస్తూ, నెలా మామూళ్ళు మత్తుకు మరిగారన్న నిత్య సత్యంగా మారిపోయింది. దీంతో మద్యం బెల్టుషాపులవల్ల కూలి నాలి చేసే పేద కుటుంబం మద్యం ప్రియులు, సంపాదన అంతా అందుబాటులో ఉన్న బెల్టు షాపులకు తెచ్చిస్తూ కుటుంబాలను విచ్ఛిన్నం చేసుకుంటున్నారు. కుటుంబ జీవనాన్ని పూర్తిగా వదిలి పెట్టేసారు. గ్రామీణ వ్యవస్థను మద్యం మైకంలో ముంచేశారు. దీంతో బెల్ట్ షాపులు నిర్వహిస్తే అక్రమార్కులు విచ్చలవిడిగా తయారయ్యారు. ప్రభుత్వంచే మంజూరైనట్లు, మద్యం షాపులు తలపిస్తూ, విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నడుపుతున్నారు. బెల్ట్ షాపులను కట్టడి చేసి గ్రామాల్లో ప్రశాంతతను నెలకొల్పే అధికారులు అవినీతిలో మునిగి తేలుతున్నారు.

## నిస్సార్ అహ్మద్,తిప్పారెడ్డిలను కలిసిన వైకాపా ఐటి విభాగం నాయకులు





మదనపల్లె,మేజర్ న్యూస్ : వైఎస్ఆర్సిపి అన్నమయ్య జిల్లా ఐటి విభాగం జనరల్ సెక్రెటరీగా ఇటీవల నియమింపబడ్డ షేక్ ఇమ్రాన్ మరియు జిల్లా ఐటి విభాగం ఎగ్జిక్యూటివ్ మెంబరుగా నియమింపబడ్డ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డిలు శనివారం వైఎస్ఆర్సిపి మదనపల్లి నియోజకవర్గం సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ మరియు మాజీ ఎమ్మెల్యే,వైఎస్ఆర్సిపి సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ తిప్పారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి తమ నియామకం పట్ల కృతజ్ఞతలు తెలిపి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నిస్సార్ అహమద్,తిప్పారెడ్డిలు పార్టీ బలోపేతం గురించి వారికి దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా షేక్ ఇమ్రాన్,కిరణ్ కుమార్ రెడ్డిలు మాట్లాడుతూ జిల్లా ఐటీ విభాగాన్ని బలోపేతం చేసేందుకు బాధ్యతగా పనిచేస్తామన్నారు.పార్టీ బలోపేతానికి ఐటీ విభాగం క్రియాశీలకు పాత్ర పోషిస్తుందన్నారు.ఇప్పటినుండే కష్టపడి పనిచేసి 2029 ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి గెలుపు,వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవడానికి శక్తివంచన లేకుండా పనిచేస్తామని వారు స్పష్టం చేశారు.

## నిమ్మనపల్లిలో ఘనంగా గురువుల క్రీడోత్సాహం



**నిమ్మనపల్లె,మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయుల్లో శారీరక, మానసిక ఆరోగ్యం,ఒత్తిడి నిర్వహణ,జట్టు భావన మరియు నాయకత్వ లక్షణాల పెంపుదల లక్ష్యంగా నేడు నిమ్మనపల్లి మండలం పరిధిలో శనివారం ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా గేమ్స్ అండ్ స్పోర్ట్స్ నిర్వహించారు.జెడ్పీ హైస్కూల్ (తెలుగు),నిమ్మనపల్లెలో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌కు ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఉపాధ్యాయుల కోసం నిర్వహించిన ఈ క్రీడల్లో విజేతలను డివిజన్ స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు అధికారులు తెలిపారు.కార్యక్రమం విజయవంతంగా సాగేందుకు సహకరించిన అన్ని ఉపాధ్యాయులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా ఎంఆర్వో తపస్విని,ఎంఈఓ పి.పద్మావతి,ఎంఈఓ నారాయణ,హెచ్.ఎమ్ ఎ.అపర్ణా దేవి,యూటీఎఫ్ నాయకులు నాదిర్షా వలి,అపస్ రమణా రెడ్డి ఇతర సంఘ నాయకులు,మండలంలోని అన్ని పీడీస్,యూనియన్ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యాబోధనతోపాటు క్రీడా నైపుణ్యాలను నేర్పించేందుకు ఈ పోటీలు ఎంతో దోహదపడతాయన్నారు.ఇదే స్ఫూర్తితో విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించాలని సూచించారు.

## బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ భరోసా

**(మొదటి పేజీ తరువాయి)**రూపాయలు, రంగంపల్లి గ్రామానికి చెందిన నాగిరెడ్డి వసంత్ కుమార్ రెడ్డి కి 30000 రూపాయిలు, గారాల మడుగు గ్రామానికి చెందిన దేవు రమాదేవి గారికి 37142 రూపాయలు,కొత్తపేట గ్రామానికి చెందిన రెంటల విమలమ్మకి 37809రూపాయలు, పివిజి పల్లి పంచాయతీకి కొండంపల్లి గ్రామానికి చెందిన రెడ్డిపాక పెంచలయ్యకి 30000 రూపాయలు,అనంతయ్య గారి పల్లి గ్రామానికి చెందిన ఆకుల నారాయణ కి 30000 రూపాయలు, జాగువారి పల్లి పంచాయతీ చెందిన అల్లూరి యానదమ్మకి 30786 రూపాయలు, బాయికాడ పల్లి పంచాయతీ ఎగువపల్లి గ్రామానికి చెందిన బండి రాజేశ్వరమ్మ గారికి 44479 రూపాయలు,బావికాడపల్లి పంచాయతీ రామపురం గ్రామానికి చెందిన కలువాయి వెంకటరమణ కి 50446 రూపాయలు, వత్తలూరు పంచాయతీ మల్లెం వారి పల్లి గ్రామానికి చెందిన కొలువలు మధుసూదన్ రెడ్డికి 50000 రూపాయలు.సీఎం సహాయనిధి ద్వారా చెక్కులను వారి స్వగృహాలకు వెళ్లి పంపిణీ చేయడం పట్ల అనారోగ్యంతో బాధపడుతున్న వారు చాలా ఆనందంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి పవన్ కళ్యాణ్‌కి రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డికి, వారి సతీమణి వరలక్ష్మమ్మకి, ఎమ్మెల్యే ప్రభుత్వ విఫ్ ఆరవ శ్రీధర్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.



## కూర గాయాలు కొనలేం.. తినలేం

**(మొదటి పేజీ తరువాయి)**పొందుతున్న మార్కెటింగ్, ఉద్యాన శాఖ అధికారులు సమీక్ష చేసుకోవాల్సి ఉంది. గత నెలలో అన్ని కూరగాయల ధరలు కొంత ఎక్కువ అనిపించినా అందుబాటులో ఉండడం తో ప్రజలు సంతోషంగానే ఉన్నారు. అయితే నవంబర్ 1వ తేది నుంచి ఆకస్మాత్తుగా కూరగాయల ధరలు పెరిగాయి. మార్కెట్కు వెళ్లి ఏ కూరగాయ కొందామన్నా కేజీ రూ. 100 పైనే. అల్లం అయితే కేజీ రూ.150కు చేరు కుంది. మార్కెట్లో ఈ ఎగుడు దిగుడులకు కారణం ఏమిటన్న దానిపై ఎవరు చెప్పలేకున్నారు. కొంత మేర డెల్టా ప్రాంతంలోని కూరగాయల రైతులు జిల్లా అవసరాలను తీరుస్తారు. అయితే మునుపెన్నడూ లేని విధంగా ఆఖరకు టమోటా కూడా రూ.100 వరకు ప్రస్తుతం రూ.50కు చేరడంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు కూరలేకుండా చప్పిడి మెతు కులు తినలేక పచ్చడి మెతుకులతో సరిపెట్టుకోవాల్సివస్తుంది. పప్పు ధాన్యాల ధరలు, నూనెల ధరలు కూడా పెరగడంతో కొన్ని రోజులు పోతే ఆ పచ్చడి మెతుకులకు కూడా గతి ఉండదేమో అనిపిస్తుంది.

### ప్రీమియంగా మారిన మాంసాహారం

సాధారణంగా కూరగాయల కున్నా మాంసాహార ధరలు ఎక్కువగానే ఉంటాయి. అయితే ఈ దఫా మరింతగా పెరిగాయి. కేజీ చికెన్ రూ.250, చేపలు కేజీ రూ. 200, మటన్ అయితే దగ్గర దగ్గర రూ.1000 పలుకు తుండడంతో సామాన్య ప్రజలతో పాటు మధ్యతరగతి ప్రజలకు కూడా కంటకంగా మారుతోంది. ఇక త 'రోజుకూ పెరగుతున్న ద్రవ్యోల్బణం కారణంగా పప్పుధాన్యాల ధరలు కూడా కొండెక్కడంతో మధ్యతరగతికి మందహాసమే కరువైంది. పోనీ కూరగాయల ధరలు పెరిగాయి కదా... రైతులు ఏమన్నా బాగుపడ్డారా అంటే అదీ లేదు. వారికి దక్కేది ఆ నాలుగు రూపాయలే. దళారులు, వ్యాపారులే పెరిగిన రేట్ల కారణంగా అధిక ప్రయోజనం పొందుతున్నారు. రేట్లు అమాంతంగా పెరిగేందుకు సిండికేట్ కూడా కారణమన్న ఆరోపణలు వస్తున్నాయి.



### కార్యాలయాలకే ఉద్యాన, మార్కెటింగ్ అధికారులు పరిమితం

కూరగాయలకు సంబంధించి సేద్యపు విస్తీర్ణం పెంచి కూరగాయల ఉత్పత్తిని కూడా పెంచాల్సిన బాధ్యత ఉద్యాన శాఖ అధికారులపై ఉంది. అదే విధంగా కూరగాయల రైతులు పండించిన పంటకు సరైన ధరలు ఇప్పించడం, జిల్లాలో లేని కూరగాయలను ఇతర ప్రాంతాల నుంచి తెప్పించి ధరలను స్థిరీకరించాల్సిన అవసరం మార్కెటింగ్ శాఖ అధికారులపై ఉంది. దురదృష్ట వశాత్తు అన్నమయ్య జిల్లాలో ఈ రెండు శాఖల అధికారులు ఏసీ కార్యాలయాలకే పరిమితమై పోతున్నారు. మరీ ముఖ్యంగా మార్కెటింగ్ శాఖ అధికారులైతే కూరగాయల వ్యాపారులతో కుమ్మక్కు అయి మామూళ్లు పొందుతూ వారికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. జిల్లా ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకుని కూరగాయల ధరలు తగ్గించాలని, పప్పుధాన్యాల ధరలు తగ్గేలా తనిఖీలు ముమ్మరం చేసి తమ ఇబ్బందులు తొలగించాలని సామాన్య, మధ్య తరగతి ప్రజలు కోరుతున్నారు.

## మదనపల్లిపై ఆశల పల్లకి

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో అత్యంత పెద్ద రెవిన్యూ డివిజన్ గా పేరుపొంది, జిల్లా కేంద్రానికి అన్ని అర్హతలు ఉన్నా ఎన్నో ఏళ్లుగా నిరాదరణకు గురైన మదనపల్లి ప్రాంతం జిల్లా కేంద్రంగా ఏర్పాటు కావడంతో సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. అలాగే నాయకులకు పాలాభిషేకాలు జరుగుతున్నాయి. జిల్లా కేంద్రం ప్రకటించిన కూటమి నాయకులు పండగ చేసుకుంటున్నారు. మరి మదనపల్లి జిల్లా గా ప్రకటించి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వానికి రానున్న స్థానిక, సార్వత్రిక ఎన్నికల్లో మదనపల్లి ప్రాంత ప్రజలతోపాటు చుట్టుపక్కల నియోజకవర్గం ప్రజలు బ్రహ్మరథం పడతారనే ఆశలు పల్లకిపై కూటమి నేతలు విహరిస్తున్నారు.

మరి వారి ఆశలకు అనుగుణంగా ప్రజలు తీర్పు ఇస్తారా, ఇక్కడ కూటమి నాయకులకు ప్రజలు మద్దతు పలుకుతారా అనేది వచ్చే ఎన్నికల్లో స్పష్టం కాదండి. ఎందుకంటే పార్టీలకంటే, రాజకీయాల కంటే, నాయకుల కంటే, ప్రాంత అభివృద్ధి కంటే ప్రజలు ఎన్నికల సమయంలో వేరేగా ఆలోచిస్తున్న విషయాలు మనకు అనేక సందర్భాలలో స్పష్టం అయ్యాయి. ఎవరు అవునన్నా కాదన్నా మదనపల్లి ప్రాంతంలో గాని, రాయచోటి ప్రాంతంలో కానీ వైసిపి ప్రభావం అధికంగా ఉంటుంది. మరి ఆ ప్రభావాన్ని ఈ జిల్లా కేంద్ర విభజన అడ్డుకుంటుందా అనేది కేవలం ప్రజల చేతుల్లోనే ఉంది. ప్రజల కృతజ్ఞతగా కూటమి వైపు వెళితే మంచిదే. మరి ప్రజల నాడీ ఎలా ఉందో ఎన్నికల సమయంలోనే బయటపడుతుంది.

## ప్రజల రూటే సపరేటు

ఎన్నికల సమయంలో ప్రజల రూటే సపరేట్గా కనిపిస్తుంది. ఒకప్పుడు మనకు మంచి చేశారు, వారికి మనం అండగా ఉండాలి, అలా నా నాయకుడు మేలు చేశారు ఆయనకే ఓటు వేయాలి, ఫలానా వ్యక్తి తమ ప్రాంతానికి మంచి చేశారు ఆయన పాలనకు కట్టుబడి ఉండాలి అనే పరిస్థితి ప్రస్తుతం లేదన్నది స్పష్టం అవుతుంది. ఎందుకంటే రాజంపేట ప్రాంతం నుండి జిల్లా కేంద్రాన్ని రాయచోటికి తరలించి, ఇక్కడికి రావలసిన మెడికల్ కాలేజ్ ను మదనపల్లికి తరలించిన అప్పటి ప్రభుత్వం పై రాజంపేట ప్రజలు ఏమాత్రం కోపగించుకోకుండా రాజంపేటలో వైసీపీని గెలిపించారు. అలాగే అన్నమయ్య జిల్లా కేంద్రాన్ని రాయచోటి లో ఏర్పాటుచేసి అక్కడ ప్రజలకు అవకాశం కల్పించిన రాయచోటిలో జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన వైసీపీని మట్టి కరిపించారు. ఇలా తమకు చెడు చేశారని భావించిన వారు ఎన్నికల సమయంలో వారికే ఓట్లు వేయడం, తమకు మంచి చేశారని భావించిన వారు మంచి చేసిన వారిని ఓడించడం చూస్తుంటే ప్రజల రూటే సపరేటు నిరూపించుకుంటున్నారు. మరి మదనపల్లి విషయంలో కూడా అక్కడి ప్రజలు తమ చిరకాల వాంఛను నెరవేర్చిన కూటమి ప్రభుత్వానికి విధేయత చాటుకుంటారో లేక గతంలో కొన్ని నియోజకవర్గాల ప్రజలు వ్యవహరించినట్లే వ్యవహరిస్తారో తెలియాలంటే వేచి చూడాల్సిందే. మొత్తానికి మదనపల్లి ప్రజల కోరిక నెరవేరింది, సంబరాలు మొదలయ్యాయి, మరి ఆ సంతోషాన్ని కలిగించిన వారికి కూడా విధేయత చాటుకుంటే మంచిది.మొత్తానికి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ తో పాటు ఓటమి ప్రభుత్వం మదనపల్లి జిల్లా ఏర్పాటుతో రాజకీయంగా లాభ పడుతుందో లేదో చూడాలి.

# రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలి

## జేఏసీ సభ్యుల రౌండ్ టేబుల్ సమావేశం



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్** : జేఏసీ సభ్యుల ఆధ్వర్యంలో రౌండ్టేబుల్ సమావేశంముఖ్యఅతిథిగా హాజరైన రైల్వే కోడూరు నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ రైల్వే కోడూరు పట్టణంలోని సిద్దేశ్వర కళ్యాణ మండపంలో శనివారం సాయంత్రం రాజంపేట జిల్లా కేంద్రంగా అన్నమయ్య జిల్లాను ప్రకటించాలని రాజంపేట రైల్వే కోడూరు జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులంతా కలిసి రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా లిప్రభుత్వ విప్ రైల్వే కోడూరు నియోజకవర్గ శాసనసభ్యులు అరవ శ్రీధర్ , రాష్ట్ర కార్యదర్శి తాతం శెట్టి నాగేంద్ర హాజరయ్యారు,ఈ కార్యక్రమంలో విచ్చేసిన శాసన సభ్యులు అరవ శ్రీధర్ మాట్లాడుతూ రాజంపేట జిల్లా కేంద్రంగా అన్నమయ్య జిల్లాను ప్రకటించాలని అంతేకాకుండా అన్ని వనరులు సమతుల్యంగా ఉన్నటువంటి కేంద్రం రాజంపేట అని ఈ విషయాన్ని ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి రాజంపేట, రైల్వే కోడూరు ప్రజల యొక్క మనోభావాలను వారికి తెలియపరచి న్యాయం జరిగే విధంగా చూస్తానని ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ తెలియజేశారు,, రాష్ట్రంలోని రెండవ ఆదాయ కేంద్రంగా ఉన్న మంగంపేట ఏపీఎండిసి మన నియోజకవర్గంలో ఉండడం మనకు కలిసి వచ్చే అంశమని తాను ఒక ఎమ్మెల్యే గానే కాకుండా సామాన్య ప్రజలలో ఒకరిగా రాజంపేట జిల్లా కేంద్రంగా ప్రకటించాలని ముఖ్యమంత్రికి, ఉప ముఖ్యమంత్రికి విన్నవిస్తానని సమావేశంలో అరవ శ్రీధర్ తెలియజేశారు, అనంతరం జేఏసీ సభ్యులు ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ కి వినతి పత్రం అందజేసి సమస్యలను తెలియపరిచారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, నార్జాల హేమరాజ్ ,పోతురాజు నవీన్, చంద్ర, డాక్టర్ సయ్యద్ భాష, ముత్యాల కిషోర్, అమర, హేమంత్, విక్టరీ స్కూల్ నరసింహారెడ్డి, సిల్వర్ బెల్స్ కుమార్, కూటమి నాయకులు మొదలగు వారు పాల్గొన్నారు.



# విధాత చిత్రం ప్రమోషన్లలో తలమునకలైన నిర్మాత,దర్శకుడు

**– మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డితో సమావేశం – సినీపరిశ్రమ పెద్దల మద్ధతు కోరుతున్న డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి**



**మదనపల్లె,మేజర్‌న్యూస్** : విధాత సినిమా ప్రమోషన్లలో భాగంగా చిత్ర నిర్మాత డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి,దర్శకుడు మణికంత రాజేంద్ర బాబులు తలమునకలై వున్నారు. శనివారం తెలంగాణ రాజధాని హైదరాబాదు నందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డితో సమావేశమ య్యారు .ఇందులో భాగంగా మదనపల్లికు చెందిన నటీనటులతో ఏబిసి ప్రొడక్షన్లలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన విధాత గురించి వారికి వివరించారు. అలాగే సినిమా పోస్టర్లను వారికి చూపించారు. ఈ చిత్రం విజయవంతం కావటానికి తమవంతు సహాయ,సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. మదనపల్లి జిల్లాకు చెందిన నటీనటులతో మదనపల్లె జిల్లాలో నిర్మించిన విధాత సినిమాకు మదనపల్లి జిల్లాకు చెందిన మాజీ ముఖ్యమంత్రిగా ఆశీస్సులు అందించాలని కోరారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందిస్తూ తమవంతు సహకారం అందిస్తామన్నారని తెలిపారన్నారు. అదే క్రమంలో చిత్ర పరిశ్రమలోని పలువురు పెద్దలను వ్యక్తిగతంగా కలిసి చిత్రం విజయం సాధించడానికి వారి మద్దతు కోరడం జరిగిందని నిర్మాత,కథానాయకుడు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి తెలిపారు. త్వరలోనే ఉభయ తెలుగు రాష్ట్రాలతోపాటు దక్షిణాది రాష్ట్రాల్లోనూ సినిమాను విడుదల చేసే విధంగా గట్టి ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. సినిమాకు సెన్సార్ కార్యక్రమం పూర్తిచేసుకున్న అనంతరం సినిమా విడుదలకు సంబంధించి పూర్తి వివరాలు తెలియజేయడం జరుగుతుందని వెల్లడించారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కలిసిన మనోహనాయక్



**పెద్దమండ్యం,మేజర్ న్యూస్** : ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి మనోహర్ నాయక్ శనివారం మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా తనకు అవకాశం కల్పించాలని తన బయోడేటాను ముఖ్యమంత్రి చంద్రబాబుకి అందజేశారు. తాను 2014 నుండి 2016 వరకు ముసలికుంట గ్రామ కమిటీ అధ్యక్షునిగా పనిచేశాను. 2016 నుండి 2018 వరకు పెద్దమండ్యం మండల ఎస్టీ సెల్ ప్రెసిడెంటుగాను 2018 నుండి 2021 వరకు చిత్తూరు జిల్లా తెలుగు యువత కార్యనిర్వాహణ కార్యదర్శిగా పని చేశానని,2021 నుండి తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శిగా కొన సాగుతున్నానని గుర్తుచేశారు. గత ఐదు సంవత్సరాలు ప్రతిపక్షంలో రాష్ట్ర ఎస్టీ సెల్ దొన్ను దొర, ధారు నాయక్ రాష్ట్ర ఎస్టీ సెల్ కమిటీ సారథ్యంలో గత వైసిపి ప్రభుత్వం 16 సంక్షేమ పథకాలను రద్దు చేసినందుకు మరల తెలుగు దేశంపార్టీకూటమిప్రభుత్వంరావాలని రాష్ట్ర వ్యాప్తంగాధర్నాలుఉద్యమాలు చేపట్టడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా గిరిజన తండా,గిరిజన గూడెంలు కాలనీలు కూటమి ప్రభుత్వం రావాలని రాష్ట్ర వ్యాప్తంగా తిరిగామని చెప్పడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగాగిరిజనుల సంక్షేమానికి కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. గిరిజనుల సంక్షేమానికి కృషి చేయాలని,పార్టీలో కష్టపడ్డ వారికి సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారన్నారు.

# పాఠశాలకు మైక్ సెట్ వితరణ



**పుల్లంపేట, మేజర్ న్యూస్** : మండల పరిధిలోని రెడ్డి పల్లె ప్రాథమిక పాఠశాలకు మాజీ సర్పంచ్ క్రీస్తుశేషులు రొంపిచర్ల ఆదినారాయణ జ్ఞాపకార్థంగా వారి కుటుంబీకులు పి ఫోర్ మోడల్ కింద మైక్ సెట్, స్టీల్ వాటర్ బాటిల్, నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్లు పాఠశాలకు వితరణగా ఇవ్వడం జరిగిందని పాఠశాల ఉపాధ్యాయురాలు ప్రగతి తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయురాలు ప్రగతి మాట్లాడుతూ ఉదయం ప్రార్థన సమావేశానికి, పాఠశాల సమావేశాలు జరిగినప్పుడు మాట్లాడడానికి పిల్లలు సాంస్కృతిక కార్యక్రమాలకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థులకు విద్యాసామాగ్రిని ఇవ్వడం వల్ల విద్యార్థులు చదువుకోవడానికి రాసుకోవడానికి వీలుగా ఉంటుందని తెలియజేశారు. ఆదినారాయణ కుటుంబీకులు మైక్ పాఠశాలకు వితరణగా ఇవ్వడం సంతోషదాయకమని పాఠశాల ఉపాధ్యాయులు పేర్కొన్నారు. అనంతరం రొంపిచర్ల మురళి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి ఎల్లప్పుడు ముందంజలో ఉంటామని విద్యార్థులకు ఎలాంటి సహాయం అవసరమైన చేయడానికి ముందుంటామని పాఠశాల అభివృద్ధికి అహర్నిశలు తోడ్పడతామని తెలియజేశారు. అనంతరం రెడ్డిపల్లి గ్రామస్తులుతన దృష్టికి ప్రహరీ గోడకి సంబంధించి సమస్యను తీసుకురావడం జరిగిందని తక్షణమే దీనిపై కలెక్టర్‌తో మాట్లాడి పరారీ గోడ నిర్మించడానికి గ్రామస్తులకు తెలియజేయడం జరిగిందనితెలిపారు. ఈ పాఠశాలకు మండలంలో మంచి పేరు ఉందని దీనిని ఇలాగే కొనసాగించాలని దానికి కావాల్సిన సహాయ సహకారాలు అందించడంలో ముందుంటామని పేర్కొన్నారు.

# అగర్ బత్తీలు వినియోగించవద్దు

## అగ్రికల్చర్ ఏవో మంజుల రాణి



**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్** : ఒంటిమిట్టమండలందోమల నివారణకు ఉపయోగించేఆషికాష్‌స్లీప్వెల్‌బ్రాండ్ అగర్బత్తీలను వినియోగించొద్దని మండల వ్యవసాయఅధికారినిఎన్.మంజులరాణిసూచించారు. ఒంటిమిట్ట పట్టణంలోని పలుఏజెన్సీల్లో విక్రయాలు, నిల్వలపైతనిఖీచేశారు. అగరబత్తీల్లో ప్రాణాంతకమైన మెపర్ ఫ్లూత్రిన్ అనే పురుగు మందు అవశేషం ఉన్నట్లు ప్రయోగశాలలో నిర్ధారణ అయిందన్నారు. సదరు అగరబత్తీల వాడకంతో శ్వాసకోశ వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అటువంటి వాటిని విక్రయిస్తేక్రిమిసంహారకచట్టంమేరకుచర్యలుతీసుకుంటామని హెచ్చరించారు.

# మదనపల్లె జిల్లా ఏర్పాటైన వేళ అంగళ్లులో జనసేన సంబరాలు

**– హాజరైన ఏఎంసి ఛైర్మన్ జంగాల శివరామ్ రాయల్**

**కురబలకోట,మేజర్‌న్యూస్** : నూతన జిల్లాగా మదనపల్లి ఏర్పాటైన వేళ తంబళ్లపల్లె నియోజకవర్గం,కురబలకోట మండలం,అంగళ్లు కూడలిలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. తంబళ్లపల్లి జనసేన నాయకులు కుప్పల రమేష్ బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ సంబరాలకు ముఖ్య అతిథులుగా మదనపల్లె వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ జంగాల శివరాం రాయల్ హాజరయ్యారు. ఇందులో భాగంగా కురబలకోట మండల జనసేన అధ్యక్షులు గుర్రాల మనోజ్,గల్లా అంజి,పిటిఎం సోమశేఖర్,అంజి, జనసేన, టీడీపీ,బీజేపీ కూటమి నాయకులతో కలసి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ,ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,ఐటీ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియచేశారు. అనంతరం కేక్ కట్ చేసి,అన్నదానం నిర్వహించారు. మదనపల్లి జిల్లా ఏర్పాటుతో ఈ ప్రాంతపు ప్రజల చిరకాల ఆకాంక్షను కూటమి ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. మదనపల్లి జిల్లాతో మదనపల్లి నియోజకవర్గంతోపాటు తంబళ్లపల్లి,పీలేరు, పుంగనూరు నియోజకవర్గాల ప్రజలకు ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. మదనపల్లి జిల్లా ఏర్పాటుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి ఏఎంసి డైరెక్టర్లు గడ్డం లక్ష్మీపతి,రోణురు బాబు,మదనపల్లి పట్టణ అధ్యక్షులు నాయిని జగదీష్ బాబు,జిల్లా జాయింట్ సెక్రటరీ గజ్జల రెడ్డప్ప,రూరల్ ఉపాధ్యక్షులు సువారపు చంద్రశేఖర్,పట్టణ ప్రధాన కార్యదర్శి జవిలి మోహన్ కృష్ణ,పట్టణ సెక్రటరీ మేకలచెరువు అర్జున,జనార్ధన్,నవాజ్,టీడీపీ నాయకులు రామకృష్ణ రెడ్డి,శివారెడ్డి,బీజేపీ నాయకురాలు స్వప్న,టీడీపీ నాయకురాలు నాగరత్న, జనసేన వీరమహిళ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడి హెల్పర్ ఇంద్రజపై డాడి హేయమైన చర్య

**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్** : రైల్వే కోడూరులో సిఐటియు అధ్యక్షులు సి హెచ్ చంద్రశేఖర్ విలేకరులతో మాట్లాడుతూ అనంతపురం జిల్లా రామగిరి మండలం మంగళూరు గ్రామంలో హెల్పర్ గా పని చేస్తున్న ఇంద్రజను ఈడ్చి ఈడ్చి దాడి చేసిన టిడిపి కార్యకర్తలు శ్రీనివాసులు, విష్ణు , ఓబయ్యలను, తక్షణమే అరెస్ట్ చేయాలని సిఐటియు అన్నమయ్య జిల్లాఅధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. ముఖ్యంగా హెల్పర్ పోస్ట్ కు రాజీనామా చేయలేదని దాడి చేయడం దుర్మార్గమని ఆయన తెలిపారు . గత ఆరు సంవత్సరాలుగా పనిచేస్తున్న హెల్పర్ పై రాజీనామా చేయమని ఒత్తిడి చేయడం ఏంటని ఇలా దాడి చేయడం చాలా దుర్మార్గం అనిఆయనఅన్నారు. వారిభర్తను, పిల్లలను చంపుతామని శ్రీనివాసులు కుమారుడువిష్ణుఇతరులుబెదిరించడాన్ని తీవ్రంగా ఖండిం చారు. ఇలాంటి వారి పైన కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళనలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

# జిల్లాలో పడే ప్రతి వర్షపు నీటిబొట్టును వృథా కానివ్వకుండా చూడాలి

రామాపురం మండలంలోని సప్లై చానల్స్ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



**రామాపురం, మేజర్‌న్యూస్** : జిల్లాలో పడే ప్రతి వర్షపు నీటిబొట్టును వృథా కానివ్వకుండా సప్లై చానల్స్ ద్వారా చెరువులు నింపే ప్రక్రియను పూర్తి చేయాలని నీటిపారుదల, వెలిగల్లు ప్రాజెక్టు అధికారులకు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సూచించారు.శనివారం రామాపురం మండలం లోని నల్లగుట్ట పల్లి పంచాయతీ బి.రాచపల్లి గ్రామ పరిధిలోని రామరాజు వంక నుండి బల్లిగుట్టచెరువుసప్లై ఛానల్ పనుల ను, రామరాజు వంక చెక్ డాం నిర్మాణానికి సంబంధించిన పనులను, రామరాజు వంక నుండి ఓబుల్ రెడ్డి చెరువు, కసిరెడ్డి చెరువుకు, దిగువ చింతల వారి కుంట,చింతకుంటనింపు సప్లై ఛానల్ పనులను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించి దీనికి సంబంధించిన పనులన్నీ త్వరితగతిన పూర్తి చేయా లని రానున్న వర్షాకాలంలో నీటిని వృథాగా పోనికుండాచెరువులుఅన్నినింపేప్రక్రియ పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ సప్లై ఛానల్ ద్వారా చెరువులు నీరు నింపడం వలన బల్లగుట్టపల్లి చెరువు ద్వారా దాదాపు 225 ఎకరాలకు, కసిరెడ్డి చెరువు, ఓబుల్ రెడ్డి చెరువు ద్వారా దాదాపు 109 ఎకరాలకు నీరు అందించడం జరుగుతుందని అన్నారు. రామాపురం, లక్కిరెడ్డిపల్లి మండలాలలో ప్రతి చెరువు నీరు నింపే విధంగా సప్లై ఛానల్ పనులు చేపట్టే విధంగా ప్రణాళికలను తయారు చేసి నివేదికలు సమర్పించాలని సూచించారు.ఈ సందర్భంగా ఈనెల 30వ తేదీ పదవి విరమణ చెందుతున్న నీటిపారుదల శాఖ ఎస్ ఈ వెంకటరామయ్య కు జిల్లా కలెక్టర్ పూల మొక్కను అందించి శాలువాతో సన్మానించారు. ఈ జిల్లాకు తాను వచ్చిన కొంత కాలంలోనే వెంకటరామయ్య సరైన సహకారం తోడ్పాటు, సలహాలు, సూచనలు ఇచ్చారని జిల్లా కలెక్టర్తెలిపారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఎస్ ఈ వెంకటరామయ్య, రామాపురం మండల తహసీల్దార్, ఎంపిడి ఓ లు, ఏ ఈ భాష, వీఆర్వో, వీఆర్ఏలు తదితర సిబ్బంది పాల్గొన్నారు.









# రైతన్నా మీకోసం కార్యక్రమం

ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ముక్కా వరలక్ష్మి



**ఓబులవారిపల్లె మేజర్‌న్యూస్** : రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఓబులువారిపల్లి మండలం బోటు మీద పల్లి గ్రామంలో కూటమి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నిర్వహించిన రైతన్నా మీ కోసం కార్యక్రమంలో పాల్గొని, ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై పాంప్లెట్స్ పంపిణీ చేసిన అవగాహన కల్పించిన ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ , రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి శ్రీమతి ముక్కా వరలక్ష్మి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు ఎంతో సంతోషంగా ఉంటారని తెలిపారు. అలాగే ఖాతాల్లో అన్నదాత సుఖీభవ డబ్బులు జమ అయ్యాయా అని రైతులను అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా ముక్కా వరలక్ష్మి మాట్లాడుతూ రైతుల శ్రేయస్సే కూటమి ప్రభుత్వ లక్ష్యమని,రైతులకు ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని,వాటిని ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా ఫుడ్ ఫెస్టివల్

■ ఆరోగ్యం కోసం మంచి ఆహారం ■ ప్రధాన ఉపాధ్యాయులు దుర్గరాజు

**చిట్వేలి, మేజర్‌న్యూస్** : చిట్వేలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఫుడ్ ఫెస్టివల్ ను ఘనంగా శనివారం ,నిర్వహించడం జరిగింది. రాష్ట్ర సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన పాఠశాలలలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ సంబంధించిన వృత్తివిద్య ఉపాధ్యాయులు, విద్యార్థులచే స్వయంగా షుగర్ మరియు నూనెల ను వాడకుండా ఆరోగ్యకరమైన డ్రై ఫ్రూట్స్, మిల్లెట్లు, కూరగాయలు, పండ్లు, ఆరోగ్యకరమైన స్నాక్స్ తయారుచేసి స్టాల్స్ నందు ప్రదర్శించడం జరిగింది.పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.దుర్గరాజు మాట్లాడుతూ,తగ్గిన నూనె వినియోగం మరియు ఆరోగ్యకరమైన ఆహారం యొక్క ప్రయోజనాలపై విద్యార్థులలో అవగాహన పెంచడానికి ఇలాంటి కార్యక్రమాలు ప్రభుత్వం చేపట్టడం చాలా సంతోషించదగ్గ విషయమని అన్నారు.ఈ సందర్భంగా ఫుడ్ ప్రాసెసింగ్ విభాగానికి సంబంధించిన వృత్తివిద్య ఉపాధ్యాయులు షేక్ రఫీ మాట్లాడుతూ,వివిధ వినూత్న మార్గాల ద్వారా రోజువారీ జీవితంలో వంట నూనె వాడకాన్ని 10 శాతం తగ్గించడం కోసం ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, పాఠశాల విద్యార్థులు మరియు సమాజ సభ్యులలో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని అన్నారు.మండల విద్యాశాఖ అధికారులు విద్యార్థుల యొక్క ఆహార ప్రదర్శనను సందర్శించడం జరిగింది. విద్యార్థులను వారు తయారు చేసిన ఆహార పదార్థాలను వాటి వలన ప్రయోజనాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. మరియు విద్యార్థులకు మంచి ఆహార పదార్థాలను తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉంటామని ఫాస్ట్ ఫుడ్ ఆయిల్ ఫుడ్స్ షుగర్ ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకోరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు కాజా మొహిద్దిన్ ,ఈశ్వరయ్య ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# అన్నదాత సుఖీభవ ఇంటింటా ప్రచారం

ఇంటింటా ప్రచారంలో సర్పంచ్ సోమారపు నాగార్జున ఆచారి



**వీరబల్లి, మేజర్‌న్యూస్** : అన్నదాత సుఖీభవ ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని వీరబల్లి మండలం పరిధిలోని మట్లి పంచాయతీ లో శనివారం తెలుగుదేశం పార్టీ మట్లి సర్పంచ్ సోమారపు నాగార్జున ఆచారి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు,రాష్ట్ర దేవాదాయ శాఖ అధికారి రామనారాయణరెడ్డి ఆదేశాల మేరకు అన్నదాత సుఖీభవ ఇంటింటా ప్రచార కార్యక్రమాలను నిర్వహించినట్లుతెలిపారు. ప్రతి రైతును అభివృద్ధిలో భాగస్వామ్యం చేయడమే లక్ష్యంగా రాష్ట్రంలో ప్రతి గడపకు వెళ్లి రైతులకు కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ, అన్నదాత సుఖీభవ రెండో విడత ప్రయోజనాల గురించి వివరించడం జరుగుతుందన్నారు. ఎరువుల వాడకంపై, వ్యవసాయ పరికరాలపై, అలాగే అన్నదాత సుఖీభవ రైతులకు బ్యాంక్ అకౌంట్లలో నగదు పడిందో లేదో రైతుల యోగక్షేమాలను తెలుసుకున్నామని అన్నారు.

# జన్మనిచ్చిన తల్లిదండ్రులను మరవకూడదు

ఉపాధ్యాయుల బృందం



**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** చిట్వేల్ ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేసిన కీర్తిశేషులు ఉక్కలం శ్రీనివాసాచార్యులు మరియు కీర్తిశేషులు అమృతవల్లి , జయంతి ఉత్సవాలు వారి కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల సమక్షంలో శనివారం, ఘనంగా నిర్వహించడం జరిగింది. మొదటగా వారి కుటుంబ సభ్యులు మరియు ఉపాధ్యాయులందరూ కలసి కీర్తిశేషులు ఉక్కలం శ్రీనివాసాచార్యులు , చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బి.దుర్గరాజు మాట్లాడుతూ, జన్మనిచ్చిన తల్లిదండ్రులను మనం ఎప్పుడూ కూడా మరిచిపోకూడదని వారికి మంచి పేరు తీసుకువచ్చేలా జీవితంలో క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. శ్రీనివాసాచార్యులు , కుమారులైన ఉక్కలం అనంత కృష్ణ మాట్లాడుతూ మా నాన్న, అయిన కీర్తిశేషులు శ్రీనివాసాచార్యులు , చిట్వేలు పాఠశాలలో 25 సంవత్సరాలు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేసి పదవి విరమణ పొందడం జరిగిందని, వారి జ్ఞాపకార్థం ఈ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రోత్సాహకంగా ఆరో తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువులలో అత్యంత ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురి విద్యార్థులకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు చొప్పున మొత్తం 15000 రూపాయలు విద్యార్థులకు అందివడం జరిగిందని తెలిపారు. వారి సభ్యులైన శ్రీమతి రాగిణి మాట్లాడుతూ, మా నాన్న, మంచి క్రమ శిక్షణతో మమ్మలను పెంచడం వలన ఈనాడు మేముమంచిస్థాయిలో ఉన్నామని ఇదే పాఠశాలలో మేము చదువుకొని 10వ తరగతి పరీక్షలలో అత్యధిక మార్కులతో పాస్ కావడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు అందరూ కూడా బాగా కష్టపడి చదివి అత్యధిక మార్కులతో పాస్ కావాలని విద్యార్థులను దీవించారు. చివరగా పాఠశాల విద్యార్థులందరికీ స్వీటు మిచ్చర్ తో పాటు పెన్నులు కూడా దాతల చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది.. పాఠశాల తరఫున వారి కుటుంబ సభ్యులకు చిరు సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కీర్తిశేషులు శ్రీనివాసాచార్యులు , కుటుంబ సభ్యులైన,ఉక్కలం అనంతకృష్ణ, రాగిణి, లలిత ,శ్రీధర్ ,వైష్ణవి, అరుణ్ కుమార్ ,అను శ్రీ మరియు పాఠశాల ఉపాధ్యాయులు సుభాష్ చంద్రబోస్, సుహాసిని, రమాదేవి, విశ్వనాథం, వెంకటరమణ, గీతారాణి మరియు పాఠశాల పూర్వ ఉపాధ్యాయులు ఏబీఎన్ ప్రసాద్, విరామ ఉపాధ్యాయులు దొడ్లవాగు శ్రీనివాసులు,దొడ్లవాగు డాక్టర్ చంద్రశేఖర్ మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఉల్లాసంగా జరిగిన ఉపాధ్యాయ క్రీడా పోటీలు

**నందలూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న క్రీడా పోటీలు నందలూరు మండలంలో ఎంతో ఉల్లాసంగా, ఉత్సాహ భరిత వాతావరణంలో శనివారం జరిగాయి. రాయచోటి డిప్యూటీ డిఇఓ ఎల్ నాగయ్య, మండల విద్యాశాఖ అధికారి 2 అనంతకృష్ణ,నాగిరెడ్డిపల్లి జిల్లాపరిషత్ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు గంగనపల్లి వెంకటరమణ, క్రీడల మండల కోఆర్డినేటర్ గౌరీల ఆధ్వర్యంలో ఈ పోటీలు అరవపల్లి గ్రౌండ్‌లో జరిగాయి.క్రికెట్ జట్టుకు 16 మంది ఉపాధ్యాయులబృందం,త్రోబాల్ జట్టుకు 12 మంది మహిళా ఉపాధ్యాయులు ఎంపికయ్యారు. వీరు తదుపరి డివిజన్ స్థాయిలో జరిగే క్రీడా పోటీలలో మండలం తరపున పాల్గొననున్నారని మండల కో ఆర్డినేటర్ గౌరీ తెలిపారు.



క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న డిప్యూటీ డిఇఓ నాగయ్య

# మిట్స్ యూనివర్శిటీలో ఫుల్ స్టాక్ వెబ్ డెవలప్మెంట్ అంశంపై వర్క్‌షాప్

– హాజరైన వేలూరు వి.ఐ.టి ప్రొఫెసర్ డాక్టర్ పి.తనపాల్

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపం లో గల (మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు ఎం.సి.ఏ విభాగం వారు ఫుల్ స్టాక్ వెబ్ డెవలప్మెంట్ అనే అంశంపై శనివారం వర్క్‌షాప్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చెన్నైలోని వి.ఐ.టి,వేలూరులో స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ అండ్ ఇన్ఫర్మేషన్



సిస్టమ్స్ విభాగం నందు ప్రొఫెసరుగా పనిచేస్తున్న డాక్టర్ తనపాల్.పి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫుల్ స్టాక్ డెవలప్‌మెంట్ అనేది ఒక ఇంటర్నెట్ అప్లికేషన్‌లో ఫ్రంట్‌ఎండ్ యూజర్ చూసే భాగం మరియు బ్యాక్‌ఎండులో డేటాబేస్,సర్వర్,లాజిక్ వంటి రంగాలలోనూ పనిచేయగల సాంకేతికత అన్నారు.ప్రస్తుత డిజిటల్ యుగంలో ఈ నైపుణ్యానికి భారీ డిమాండ్ పెరగడం ద్వారా ఫుల్ స్టాక్ డెవలపర్లు ఫ్రంట్ ఎండ్,బ్యాక్‌ఎండ్ రెండింటినీ నిర్వహించగలగడం వల్ల టీమ్‌పై ఆధారపడటం తగ్గి,ప్రాజెక్ట్ నిర్వహణ వేగంగా పెరుగుతోందన్నారు.విద్యార్థులకు ఎండ్–టు–ఎండ్ ప్రాజెక్ట్ అవగాహన ఉండటం వల్ల ఒక అప్లికేషన్ ఎలా రూపుదిద్దుకుంటుంది.డేటా ఎలా ప్రాసెస్ అవుతుంది,యూజర్‌కు ఎలా కనిపిస్తుంది



అన్నది పూర్తిగా అర్థమవుతుంది.ఫుల్ స్టాక్ డెవలపర్ ప్రాజెక్ట్ మొత్తం అభివృద్ధి ప్రక్రియలో కీలక పాత్ర పోషిస్తూ,ఒక్కరే ఒక టీమ్‌లా పనిచేసే సామర్థ్యాన్ని కలిగి ఉంటారు.అందుకే ఐటి రంగంలో కెరీర్ నిర్మించాలనుకునే విద్యార్థులు ఈ నైపుణ్యాన్ని తప్పనిసరిగా అలవర్చుకోవడం చాలా ముఖ్యమన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్,విభాగాధిపతి డాక్టర్ ఎన్.నవీన్ కుమార్,కో–ఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాసన్.జె,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి గ్రామోత్సవం



**రాజంపేట, మేజర్ న్యూస్ :** రాజంపేట పట్టణం జాతీయ రహదారులు మణికంఠ నగర్ లో వెలసిన అయ్యప్ప స్వామి ఆలయ గ్రామోత్సవం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. తెల్లవారుజాము నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు ప్రారంభమ య్యాయి. అయ్యప్ప దర్శనం కోసం శబరిమలైకు బయలుదేరే స్వాములకు ఆలయ గురుస్వామి కొండా సత్యనారాయణ స్వామి ఇరుముడులు కట్టారు. అనంతరం స్వామికి గ్రామోత్సవం నేప థ్యంలో ఉత్సవమూర్తులకు అభిషేకాలను నిర్వ హించారు. విఘ్నేశ్వరుడు, అయ్యప్ప స్వామి, సుబ్ర హ్మణ్యస్వామి ఉత్సవ మూర్తులకు జలాభిషేకం ,పాలాభిషేకం, నేయాభిషేకం, తేనె అభిషేకం, పంచామృతాభిషేకం ,గంధాభిషేకం, విభూది అభిషేకం ,నారికేల తీర్థంతో అభిషేకాలు నిర్వ హించారు. అనంతరం అష్టోత్తర శతనామాలు పఠించారు. పూజల తర్వాత ఉత్సవపూర్తులను రథం పైకి చేర్చారు. రథములో ప్రత్యేక అలం కరణతో ఉత్సవమూర్తులను అలంకరించారు.కన్నె స్వాములు కలశాలతో స్వామికి ముందువైపున రాగా రథం స్వామియే శరణమయ్యప్ప శరణు ఘోష మధ్య ప్రారంభమైంది. ప్రధాన రహదారి మీదుగా పాత బస్టాండ్, ఆర్ఎస్ రోడ్డు, జిఎంసి క్లబ్, రెడ్డి వారి వీధి , బండ్రాళ్ల వీధి ,అమ్మవారి





శాల వీధుల మీదుగా గ్రామోత్సవం నిర్వహిం చారు. పాత బస్టాండ్లో పెద్ద ఎత్తున బాలసంచ కాల్చారు. డ్రామోత్సవం లో నెల్లూరుకు చెందిన కోలాటం బాలికలు అత్యంత రమ్యంగా ప్రదర్శన చేశారు. అయ్యప్ప స్వామి ఆధ్యాత్మిక పాటలతో కోలాటాన్ని ప్రదర్శించారు. అయ్యప్ప భక్తులు రథం ముందు భాగాన స్వామిని శరణు ఘోషతో ఆలపిస్తూ భజనలు చేశారు. మధ్యాహ్నం, రాత్రి భక్తులకు భిక్ష ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ పాల ప్రకాష్ ,గౌరవాధ్యక్షుడు మాచినేని కృష్ణయ్య నాయుడు, ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు దాము ఆచారి, రమేష్ బాబు, సుధాకర్ , ఆదినారాయణ, గురుస్వాములు వెం కటరెడ్డి,వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# బోధకులు లేనే లేరు విద్యార్థులకు అవస్థలు వారికి సిలబస్ ఎలా?

గురుకులంలో విచారించిన టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :**
రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి మండలం సంజీవపురం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గురుకులంలో గత కొన్ని నెలల నుండి ఇంటర్మీ డియట్ బైపీసీ విద్యార్థులకు సంబంధించి బాటనీ వృక్ష శాస్త్రం విద్యా బోధకుడు లేరు అయితే సిలబస్ సమయం కూడా పూర్తిగా అయిపోయింది. అయితే వృక్ష శాస్త్రానికి సంబంధించిన సిలబస్ విద్యార్థులకు ఇంతవరకు బోధించలేదు. అదే విధంగా హయ్యర్ క్లాస్ 8,9,10 తరగతులకు సంబంధించి పిజిటి మాథ్స్ విద్యా బోధకుడు ఇంతవరకు లేరు సిలబస్ సమయం అయిపో యింది. టెన్త్ క్లాస్ పబ్లిక్ ఎగ్జామ్స్ దగ్గర పడ్డాయి. అయితే సిలబస్ పూర్తి కాలేదని చెబుతున్నారు. అదేవిధంగా ఆర్ఓ వాటర్ ప్యూరిఫైయర్ మినరల్ వాటర్ ప్లాంట్ పనిచేయక కొన్ని నెలల గడిచి పోయింది.అయితే ఇంతవరకు కళాశాల ప్రిన్సిపాల్ రిపేర్‌కినోచుకోలేదు.తద్వారాఅనేకమంది విద్యా ర్థులు అనారోగ్య ఫ్లోరోసిస్ వాటర్ వల్ల తీవ్రమైన కిడ్నీ సమస్యలను ఎదుర్కొంటున్నారు. అందుకే ప్రతిరోజు సంజీవపురం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గురుకులంనుండివిద్యార్థులువైద్యం కోసం తల్లిదం డ్రుల దగ్గరికి వెళుతూ ఉంటారు.వారిని పట్టించు కోని నాథుడే లేరని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. సంజీవపురం గురుకులంలో ఉండే పరిసర ప్రాం తాలు ఇన్సైడ్ ద క్యాంపస్ భయంకరమైన అ శు భ్రతకు దుర్వాసనకు నాసిరేకమైన ఆహార పదా ర్థాలవ్యర్థపదార్థాలడంపింగులతో సంజీవ పురం గురుకులం నిండి.భయంకరమైన అశుభ్రమైన వ్యర్థపదార్థాలుమనకుదర్శనమిస్తాయి. అదేవిధంగా సంజీవపురం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలుర గురుకులంలోపనిచేసేస్వీపర్స్‌ప్రిన్సిపల్ వేధింపు లను భరించలేక కొన్ని నెలల నుండి పనులు మానేసి వ్యర్థ పదార్థాలను అశుభ్రతను శుభ్రం చేసే కార్మికులే లేక తీవ్రమైన దుర్భరమైన పరిస్థితు లను విద్యార్థులు ఎదుర్కొం టున్నారు. అదేవిధంగా అయితే అఖిలభారత బి ఆర్ అంబేద్కర్‌సేన సంజీ వపురం గురుకులం ప్రిన్సిపల్‌ని ఫోన్ ద్వారా ప్రశ్నించినప్పుడు విచిత్రమైన వాదనను తనును తాను సమర్థించుకునే విధంగా ప్రభుత్వం నుండి ఎటువంటి నిధులు రావడం లేదు అని మా పై అధికారులకు చాలాసార్లు వినతి పత్రాలుఇవ్వడం జరిగింది కానీ ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు స్పందించడం లేదని నేను ఏమి చేయలేని పరిస్థితుల్లో ఉంటున్నాను. విద్యార్థుల భవిష్యత్తు ఇలాంటి పరిస్థితుల్లోనే కొనసాగుతుంది. పనిచేసే కార్మికులుఎవరైనానానేను చెప్పిన మాట వినకుంటే నేను నియంతృత్వ ధోరణి లోనే వెళ్తాను. చాలా సార్లు రైల్వే కోడూరు ఎమ్మెల్యేకి కూడావిన్నవిం చానని బాధ్యతారాహిత్యంగా విచిత్రమైన వైఖరితో సంజీవపురం బాలుర గురుకులం ప్రిన్సిపాల్ స్పందించడం జరిగిందని కావున రైల్వే కోడూరు ఎమ్మెల్యే రైల్వే కోడూరు ఇన్చార్జి తమరు వెంటనే స్పందించి సంజీవపురం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ బాలురగురుకులాన్నిదర్శించివిద్యార్థుల సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కార మార్గం చూపించి అక్కడ పనిచేస్తున్న కార్మికులకూ కూడా అండగా నిలిచి సంజీవపురం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలుర గురుకులాన్ని భవిష్యత్తును కాపాడాలని అఖిల భారత అంబేద్కర్ సేన మనవి చేస్తుందని మాపోరాటముద్వారానేరాజ్యాధికారం రాజ్యాధికా రంలోలేనిజాతినశిస్తుందిపోరాటం ద్వారానే మా నవులకుసముచితమైనదక్కుతుందని వారన్నారు.



# ప్రాంగణ నియామకాల్లో సత్తాచాటిన ఆదిత్య విద్యార్థులు

– ఉద్యోగాలకు 95 మంది విద్యార్థుల ఎంపిక

– అభినందించిన కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి




**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** పుంగనూరు రోడ్డులోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం టాటా ఎలక్ట్రానిక్స్ సంస్థచే ప్రాంగణ నియామకాలు జరిగాయి.ఈ సందర్భంగా వివిధ విభాగాల నుంచి 95 మంది విద్యార్థులు 3.6 లక్షల వార్షిక వేతనంతో ఎంపికైనట్లు టాటా ఎలక్ట్రానిక్స్ సంస్థ తెలిపింది.కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తల్లిదండ్రులకు మరియు కళాశాలకు గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఇదే స్ఫూర్తితో కళాశాలలో మరిన్ని క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు.ఈకార్యక్రమంలోకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాయుడు ఒకేసారి ఇంతమంది క్యాంపస్ ఇంటర్వ్యూలకు ఎంపిక కావడం గర్వంగా ఉందన్నారు.ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను ఆయన ప్రత్యక్షంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్లేస్మెంట్ ఆఫీసర్ సి.మనోజ్ కుమార్ వివిధ విభాగాధిపతులు,అధ్యాపకులు,విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరం: ఎంఈఓలు



**గాలివీడు,మేజర్‌న్యూస్ :** నిరంతరం వృత్తి నిర్వహణలో నిమగ్నమై, పనిఒత్తిడికి గురికాకుండా ఉపాధ్యాయుల్లో మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం గురించి అవగాహన కలిగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా క్రీడా పోటీలు నిర్వహిస్తోందని ఎంఈఓ లు పి నాగరాజు, వి శ్రీనివాసులు తెలిపారు.ఈక్రీడల్లోభాగంగా శనివారం మహిళా ఉపాధ్యాయినులకు త్రోబాల్ పోటీలునిర్వహించిమండలజట్టును ఎంపిక చేశారు. పురుష ఉపాధ్యాయులకు క్రికెట్ పోటీలు నిర్వహించి మండల జట్టును ఎంపిక చేశారు. వీరు డిసెంబర్ 13వ తేదీన రాయచోటిలో జరగనున్న డివిజన్ స్థాయి పోటీల్లో పాల్గొంటారని మండలస్పోర్ట్స్‌కోఆర్డినేటర్లు శ్రీనివాసులు,చిన్నకోట్లగంగరాజులు తెలిపారు.ఈ కార్యక్రమంలోఎంఈఓ లు, గాలి వీడులోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యా యులు, వ్యాయామ ఉపాధ్యాయులు, మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాలి

న్యాయమూర్తి ఉమర్ ఫరూక్

తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ : తంబళ్లపల్లె జూనియర్ సివిల్ జడ్జ్ ఉమర్ ఫరూక్ శనివారం స్థానిక హైస్కూల్లో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలనిక్రమశిక్షణతోకూడినవిద్య అభ్యసించి ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు.పిల్లలుపాఠ్యాంశాలతోపాటు వార్తా పత్రికలు ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు.మండలన్యాయ సేవా సంఘం ద్వారా ఉచితంగా న్యాయ సలహాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కోర్టుసిబ్బంది,పాఠశాలఅధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాలు, శక్తి యాప్‌పై అవగాహన

సీఐ ప్రసాద్ బాబు



**రాజంపేట, మేజర్‌న్యూస్:** రాజంపేట మండలం కొత్త బోయినపల్లి పీఎం శ్రీ ఎస్ జె ఎస్ ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ఆదేశాల మేరకు భద్రతా అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.రాజంపేట రూరల్ సి.ఐ.ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలోశక్తి కోఆర్డినేటర్ జమానుల్లా ఖాన్, కల్పనా,రవి, వాసు శక్తి టీమ్ సభ్యులు పాల్గొని విద్యార్థు లకు దిశానిర్దేశం చేశారు.అత్యవసర సమయాల్లో ఉపయోగించుకునేందుకు శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకునే విధానంపై అవగాహన కల్పించారు.అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే వీడియో కాల్స్‌పై, లోన్ యాప్‌ల మోసాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, బాల్య వివాహాలు,పోక్సో చట్టం గురించి వివరించారు.ఏదైనా సమస్య వచ్చినప్పుడు పోలీసులసహాయంకోసం 112 లేదా సైబర్ నేరాల కోసం 1930 హెల్ప్‌లైన్ నంబర్‌లనుఉపయోగించాలనిసూచించారు.కాగాఈకార్యక్రమంలో ప్రధానో పాధ్యాయురాలు భారతి,ఉపాధ్యాయులు మొలక ఓబులేసు, పుత్త జనార్ధన్, పారాశ్రీరాములు,బి.శేషగిరి,ఎస్వీరామరాజు,శివప్రసాద్‌గౌడ్, యస్. ప్రభాకర్ రావు,చెన్నకేశవులు,విజయబాస్కర్,అనిల్‌కుమార్,యన్.రాజయ్య, అమరావతి,సువర్ణసుందరి,మధుర వాణి,దార్ల శ్రీనివాసులు ఆచారి లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమం

– హాజరైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఏఐసీసీ నిర్వహిస్తున్న "సంఘటన్ శ్రీజన్ అభియాన్"కార్యక్రమంలో భాగంగా ఈ సమావేశానికి విచ్చేసిన ఏఐసిసి అబ్జర్వర్ కే.మహేంద్రన్,ఏఐసీసీ సెక్రటరీ గణేష్ కుమార్ యాదవ్,టీపీసీసీ జనరల్ సెక్రెటరీ రాకేష్,అన్నమయ్య జిల్లా అధ్యక్షులు గాజుల భాస్కర్ అందరూ జిల్లా వ్యాప్తంగా క్షేత్రస్థాయి నుండి పార్టీ బలోపేతానికి సమర్థత కలిగిన జిల్లా అధ్యక్షుడిని ఎన్నుకోవడంలో భాగంగా జిల్లాలోని కార్యకర్తలు,నాయకులను సమాచార సేకరణ చేస్తున్నారు.వారిని ప్రత్యేకంగా కలిసిన మదనపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ రెడ్డి సాహెబ్ మదనపల్లి అసెంబ్లీ నియోజకవర్గం అన్నమయ్య జిల్లాలోని పార్టీ పరిస్థితులన్నిటిని చర్చించడం జరిగింది.మదనపల్లి కో–ఆర్డినేటర్ పవన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి మీనా కుమారి,ఖాదర్ బాషా,ముబారక్ ఖాన్,ఎస్.కె.బాషా, నాగరాజఈశ్వరమ్మ,పాలేటి,శరత్‌కుమార్ రెడ్డి,భాను ప్రకాష్ రెడ్డి,మహబూబ్ పీర్,మహమ్మద్ రఫీ,నిమ్మనపల్లి నాగరాజ,గుల్షన్,సయ్యద్ పాల్గొన్నారు.

## కావేటి సుబ్బరాయులు పార్థివదేహానికి నివాళులర్పించిన బత్యాల

**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్:** రైల్వేకోడూరు మండలం మైసూరు వారిపల్లి గ్రామ నివాసి కావేటి సుబ్బరాయులు ఆకస్మికంగా మృతి చెందగా శనివారంవారిపార్థివదేహానికిపూలమాలవేసినివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయలు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. కార్యక్రమంలోపలువురుకూటమి పార్టీలనాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు.



# అట్టహాసంగా ఖాదర్ వల్లి దర్గా గంధం ఉత్సవం

– పాల్గొన్న కూటమి నాయకులు – ప్రత్యేక ప్రార్థనలు చేసిన నాయకులు



**నందలూరు మేజర్‌న్యూస్:** నందలూరు మండలం లోగల నాగిరెడ్డిపల్లి మేజర్ పంచాయతీ పరిధిలోకి అరవపల్లి రైల్వే కాలనీలో ఉన్న శ్రీ హజరత్ ఖాదర్ వల్లి ఉరుసు ఉత్సవంలో భాగంగా శుక్రవారం గంధం కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడ విజయ శేఖర్ రెడ్డి, మరియు నియోజక వర్గ జనసేనా పార్టీ సమన్వయ కర్త అతికారి కృష్ణ, బిజెపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు సాయిలోకేష్ లు అధిలుగా హాజరుకావడం జరిగింది. వారు దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా జరిగే ఉరుసు కార్యక్రమం అని మండలంలో జరిగే హిందువులు ముస్లింలు కలసి ఎంతోఉత్సాహంగాఈ కార్యక్రమాన్ని నిర్వహించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. కోరిన కోరికలు తీర్చే శ్రీ హజరత్ ఖాదర్ వల్లి దర్గాను సందర్శించడం సంతోషంగా ఉందని వారన్నారు మండలంలో ఏ పండగలు జరిగిన కలిసికట్టుగా ప్రతి ఒక్కరు పాల్గొనడం అనేది ఎంతో గొప్ప విషయంఅని అన్నారు.ఈకార్యక్రమంలో అన్నమయ్య జిల్లా మాజీ వక్ఫ్ బోర్డు ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్, జనసేనా నాయకులు కేదార్నాథ్ బాబు, గురువుగారి వాసు, మస్తాన్, టిడిపి నాయకులు రాము, సుధీర్, శివ, సుదర్శన్, దర్గా కమిటీసభ్యులుఇంతియాజ్,కరిముల్లా పాల్గొన్నారు.



# రైల్వే స్టేషన్ సమీపంలో బెల్ట్ షాపులను తొలగించండి

డిఆర్సిసి సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి



**రైల్వే కోదూరు,మేజర్‌న్యూస్ :** రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద బెల్ట్ షాపులను తొలగించాలని డిఆర్సిసి సభ్యులు తల్లం భరత్‌కుమార్ రెడ్డి అన్నారు. ఉదయం రైల్వే కోదూరు రైల్వే స్టేషన్ నందు రేణిగుంట సబ్ డివిజన్‌అసిస్టెంట్‌సెక్యూరిటీ కమిషనర్ రాజ గోపాల్ రెడ్డితో కలిసి రైల్వే స్టేషన్ ను అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద ఉన్న బెల్టు షాపు వలన విద్యార్థులు, మహిళలు సామాన్య ప్రజానీకం అసౌకర్యానికి మరియు భయభ్రాంతులవుతున్నందువలన వెంటనే తొలగించాలని సంబంధిత ఎక్సైజ్ మరియు రెవెన్యూ అధికారులకు రద్దు చేయాలని సూచించారు.మరియు రైల్వే స్టేషన్ పరిధిలో మౌలిక సదుపాయాలను కల్పించాలని సంబంధిత అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట ఆర్పిఎఫ్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనిస్, నందలూరు సబ్ ఇన్స్పెక్టర్ ఆర్పి త్రివేణి, నందలూరు ఏఎస్ఐ రాధాకృష్ణయ్య, వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షుడు రమేష్, గునిశెట్టి రమేష్,వైఎస్ఆర్సీపీమహిళానియోజకవర్గ అధ్యక్షురాలు నారాయణమ్మ,తదితరులు పాల్గొన్నారు.



# తలపుల పీహెచ్‌సి ప్రజారోగ్య నర్సింగ్ అధికారినిగా కుసుమ

**కేవి పల్లి మేజర్ న్యూస్ :** మండలంలోని తలపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ప్రజారోగ్య నర్సింగ్ అధికారిని (పీహెచ్‌ఎన్)గా శనివారం ఎమ్. కుసుమ కుమారి భాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం కడప జోన్ ప్రాంతీయ వైద్య ఆరోగ్య సంచాలకులు డాక్టర్ రామగిడ్డయ్య ఆరోగ్య పర్యవేక్షకులకు పదోన్నతుల ప్రక్రియ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఎమ్. కుసుమ కుమారి పీలేరు మండలం లోని తలపులపీహెచ్‌సిలో ఆరోగ్య పర్యవేక్షకులుగావిధులునిర్వహిస్తున్న కుసుమ కుమారి పదోన్నతి పై తలపుల



పీహెచ్‌సికి ప్రజారోగ్య నర్సింగ్ అధికారిని(పీహెచ్.ఎన్)గా నియమించారు. ఈ సందర్భంగా ఆర్ డి (రీజినల్‌డైరెక్టర్ ) కు ధన్యవాదములు తెలిపారు. గత 30సంవత్సరాల నుండి నుండి వైద్య ఆరోగ్య శాఖ లో అహర్నిశలు ప్రజలకు ముందుండి సేవలు అందించిన కుసుమ కు పీహెచ్‌సి వైద్యులు డాక్టర్ గిరీష రెడ్డి మరియు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.కుసుమ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సంఘం మహిళా అధ్యక్షులు గా కూడా ప్రస్తుతం పనిచేస్తున్నారు. కరోనా సమయంలో ముందుండి పీలేరు మండలం లో కోవిడ్ కేర్ సెంటర్ ఏర్పాటులో కీలక పాత్ర పోషించి ఎనలేని సేవలు అందించిన ఘనత కుసుమ కే దక్కింది. ఇప్పటి వరకుఉమ్మడి చిత్తూరు జిల్లా, అన్నమయ్య జిల్లా గౌరవ కలెక్టర్ వారిచే, డిఎమ్‌హెచ్‌ఓ వారిచే ఉత్తమ ఆరోగ్య పర్యవేక్షణ అధికారిగా అవా ర్డులు ఆమెకే సొంతం అయ్యాయి. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ, వెంకటేశ్వర రావు, శ్రీనివాసులు రెడ్డి, సుధాకర్ రాజు తదితరులు వైద్య ఆరోగ్య శాఖలో భవిష్యత్‌లో ఇంకా మంచి పదోన్నతి పొందాలనిఆకాంక్షిస్తూ శుభాకాం క్షలు తెలిపారు. పదోన్నతి పై కుసుమ కుమారి స్పందిస్తూ తన సేవలు ఎల్లప్పుడూ ప్రజలకు ఆరోగ్య సేవలు అందించుటకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన అందరికి ధన్యవాదములు తెలిపారు.

# దిత్వా" తుఫాను పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే నల్లారి

**కేవి పల్లి మేజర్ న్యూస్ :** బంగాళాఖాతంలో తీవ్ర రూపం దాల్చిన "దిత్వా" తుఫాను పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పీలేరు నియోజవర్గ ప్రజలకు సూచించారు.దిత్వా"తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు ఉన్న కారణంగా నియోజకవర్గంలోని పలు ప్రాంతాల ప్రజలు, రైతులు, ముఖ్యంగా పిల్లలు అన్ని విధాల జాగ్రత్తలు పాటించాలని,వర్షాల కారణంగా విద్యుత్ పట్ల జాగ్రత్తలు పాటిస్తూ పిల్లలకు చెరువులు, కుంటలు, కాలువలు, నదీ పరివాహక ప్రాంతాలకు వెళ్ళనీయకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. రాబోయే 48 గంటల్లో ఆంధ్రప్రదేశ్‌లో పలుచోట్ల "దిత్వా" తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉంటుందని 50 నుండి 60 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు, వీచే అవకాశం ఉందని అన్ని ప్రాంతాలప్రజలుజాగ్రత్తలుపాటించాలని కోరారు. నవంబర్ 29 రాత్రి నుండి డిసెంబర్ 4 వరకు 'సైక్లోన్ డిట్వా' ప్రభావం మొత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై పూర్తి స్థాయిలో ఉంటుంది. ముఖ్యంగా దక్షిణ కోస్తాలోని తిరుపతి మరియు నెల్లూరు జిల్లాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.దక్షిణ కోస్తా ఆంధ్రా (తిరుపతి ఈ ప్రాంతంలో నవంబర్ 30 రాత్రి నుండి డిసెంబర్ 4రాత్రివరకువర్షాలుఉంటాయి.ఇందులో ప్రధానంగా డిసెంబర్ 1,డిసెంబర్ 2 ఉదయం వరకు అత్యంత భారీ వర్షాలు కురుస్తాయి. డిసెంబర్ 3 4 తేదీల్లో తుఫాను ప్రభావం వల్ల వర్షాలు కొనసాగుతాయి. మొత్తంగా ఈ ప్రాంతంలో భారీ నుండి అతి భారీ వర్షాలు పడ తాయి, ముఖ్యంగా తిరుమల ప్రాంతంలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.ఇక్కడ డిసెంబర్ 1 డిసెంబర్ 2 నుండివర్షాలుతగ్గుముఖంపడతాయి.చల్లని వాతావరణంతోపాటుఅప్పుడప్పుడుజల్లులు లేదా తేలిక పాటి వర్షాలు పడతాయి అని ఆయన తెలిపారు.



# 2029 ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయండి

- క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయండి
- ఏఐసిసి అన్నమయ్య జిల్లా అబ్జర్వర్ మహేంద్ర పిలుపు
- పార్టీకి పూర్వ వైభవానికి సమిష్టిగా కృషిచేయండి
- ఏఐసిసి సెక్రటరీ గణేష్ యాదవ్ సూచనలు

**మదనపల్లె,మేజర్‌న్యూస్** : క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంతోపాటు 2029 ఎన్నికల్లో విజయానికి ఇప్పటి నుండే అడుగులు వేద్దామని కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి అన్నమయ్య జిల్లా అబ్జర్వర్ మహేంద్ర పేర్కొన్నారు.శనివారం స్థానిక పుంగనూరు రోడ్డు నందు గల జెసిఎం కమ్యూనిటీ హాల్ నందు మదనపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మల్లెల పవన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలోకాంగ్రెస్‌పార్టీఅన్నమయ్య జిల్లా మహిళా అధ్యక్షురాలు నిగార్ సుల్తాన అధ్యక్షతన పార్టీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమాన్ని నిర్వహిఎంచారు. ఈకార్యక్రమానికిఏఐసిసి అబ్జర్వర్ మహేంద్ర, సెక్రటరీ గణేష్ యాదవ్,డిసిసి అధ్య క్షులు గాజుల భాస్కర్,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కే బాషా, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు రెడ్డి సాహెబ్,



యువజన విభాగం జిల్లా అధ్యక్షులు కొండుపల్లి ఆనందలు హాజరయ్యారు.ఈ సంద ర్భంగా ఏఐసీసీ అబ్జర్వర్ మహేంద్ర మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి ఏఐసీసీ ప్రత్యేక దృష్టి సారించింద న్నారు.ఇందులో భాగంగా డిసిసి అధ్యక్షులు ఎంపిక కోసం పారదర్శకంగా పార్టీలో అందరి అభిప్రాయాలను సేకరించి,నివేదికను రాహుల్ గాంధీకి అందజేయడం జరుగుతుందని ప్రకటిం చారు.రాష్ట్రంలో టిడిపి మరియు జనసేన ప్రతిపక్ష వైకాపా కూడా బిజెపి ఏజెంట్లేనని ఎద్దేవా చేశారు. 2029 శాసనసభ ఎన్నికలకు కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాల్లెల పవన్ కుమార్ రెడ్డేనని వెల్లడించారు. ఏఐసీసీ సెక్రటరీ గణేష్ యాదవ్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ లేని రాష్ట్రం కానీ గ్రామం కానీ లేదన్నారు.స్వర్గీయ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు పార్టీ ఎలా ఉన్నదో,తిరిగి అదేవిధంగా బలోపేతం చేయడమే తమ లక్ష్యమన్నారు.డిసిసి అధ్యక్షులు గాజుల భాస్కర్ మాటాడుతూ ఇకపై నియోజకవర్గ ఇన్చార్జ్ పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటారని,ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల పక్షాన నిలబడి పోరాడుతారని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ చైర్మన్ ఆవుల అది,మీనా కుమారి,కలిచెర్ల మస్తాన్ రెడ్డి,ముబారక్ ఖాన్,ఖాదర్ బాషా,మహబూబ్‌పీర్,మహమ్మద్ అలీ,మహమ్మద్ రఫీ, ఈశ్వరమ్మ,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిసెంబర్ 3న కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ శతజయంతి ఉత్సవాలు

- హాజరవుతున్న మంత్రులు, అతిరథ మహారథులు
- షేర్ హోల్డర్లు, డిపాజిటర్లు, ఖాతాదారులు,ప్రజలు హాజరై జయప్రదం చేయాలి
- టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్,డైరెక్టర్లు పిలుపు



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** డిసెంబర్ 3న మదనపల్లె కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతోందని మదనపల్లి కో - ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్ పిలుపు నిచ్చారు.శనివారం స్థానిక ఎన్.వి.ఆర్ కళ్యాణ మండపంలో బ్యాంకు డైరెక్టర్లతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా బ్యాంకు చైర్మన్ నాదెళ్ల విద్యా సాగర్ మాట్లాడుతూ వంద సంవత్సరాల వేడుకలకు బ్యాంకు షేర్ హోల్డర్లు,డిపాజిట్ దారులు,ఖాతాదారులు ,ప్రజలు, ప్రముఖులు,విద్యావంతులు వ్యాపారులు, రాజకీయ నాయకులు, ప్రజాప్రతి నిధులు హాజరై జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.డిసెంబర్ 3వ తేదీ (బుధవారం) మదనపల్లె పట్టణం బుగ్గకాలువలో గల ఎన్.వి ఆర్ కళ్యాణ మండపం నందు ఉదయం పదిన్నర గంటలకు జరగనున్న శతజయంతిఉత్సవాలకు మంత్రులు, శాసనసభ్యులు, అతిరథ మహారథులను ఆహ్వా నించడం జరిగిందని,వారందరూ హాజరవుతారన్నారు.పుర ప్రజలు,షేర్ హోల్డర్స్,ఖాతాదారులు,డిపాజిట్ దారులు విశ్వాసం,సహకారంతో వందేళ్ళు పురోభివృద్ధిలో ముందుకు సాగిందని తెలిపారు.రానున్న రోజుల్లో టౌన్ బ్యాంకుకు మరిన్ని బ్రాంచిలను ఏర్పాటు చేసి,ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు.వందేళ్ల ప్రయాణంలో టౌన్ బ్యాంకు సామాన్య,పేద,మధ్య తరగతి ప్రజలకు ఆర్థికంగా ఆదుకున్న చరిత్రని సొంతం చేసుకుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కో- ఆపరేటివ్ వ్యవస్థకు వ్యతిరేకం కాదని,స్థానిక ఎమ్మెల్యే షాజహాన్‌బాషాకుడాబ్యాంకు అభివృద్ధికి సహకారం అందిస్తున్నారని గుర్తు చేశారు.బ్యాంకు వైస్ చైర్మన్ మరియు పలువురు డైరెక్టర్లు మాట్లాడుతూ బ్యాంక్ శత జయంతి ఉత్సవాలను ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు.ఈ వేడుకలకు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. వందేళ్ల ప్రయాణంలో టౌన్ బ్యాంక్ దినదినాభివృద్ధి చెందుతూ ఎంతోమందికి బాసటగా నిలిచి,వారి అభివృద్ధికి తోడ్పడిందని గుర్తు చేశారు.కావున ఈ ఉత్సవాలకు ప్రజలు పుర ప్రముఖులు హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# కురవంక సర్పంచిపై అవినీతి ఆరోపణలు పూర్తిగా అవాస్తవం

- నిజాయితీ,మంచితనానికి మారుపేరు పసుపులేటి చలపతి
- పంచాయతీ అభివృద్ధికి సొంత నిధులు ఖర్చుచేశారు
- వార్డు మెంబర్లు గొంగడి కృష్ణమూర్తి,నాగరాజ స్పష్టం



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** నిజాయితీ,మంచితనానికి కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి మారుపేరని,అటువంటి వ్యక్తిపై అవినీతి ఆరోపణలు చేయడం సమంజసం కాదని వార్డు మెంబర్లు గొంగడి కృష్ణమూర్తి, నాగరాజలు పేర్కొన్నారు.ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ కురవంక ఉప సర్పంచ్ బైగారి భారతి చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమన్నారు.2021లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి పసుపులేటి చలపతి విజయం సాధించారని,ఆయనతోపాటు వార్డు మెంబర్లను గెలిపించుకున్నారని గుర్తుచేశారు. అప్పట్లో చలపతిని బాబాయ్ అంటూ భారతి సంబోధించేదని తద్వారా ఆమెను ఉపసర్పంచిగా నియమించి మహిళలకు సముచిత స్థానం కల్పించారన్నారు.మూడు నెలల క్రితం జరిగిన పంచాయతీ సమావేశానికి హాజరై పంచాయతీలో జరిగిన అభివృద్ధి,ఖర్చు చేసిన నిధులపై రిజల్యూషన్ సిద్ధం చేస్తే తాను సైతం సంతకం చేస్తాననన్న విషయాన్ని వారు గుర్తుచేశారు.కేవలం ఉప సర్పంచిపై అవిశ్వాసం తీర్మానం పెట్టామనే నెపంతో సర్పంచ్ పసుపులేటి చలపతిపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని,ప్రాణహాని ఉందంటూ వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నిజంగా సర్పంచ్ అవినీతికి పాల్పడి ఉంటే ఐదుగురు మహిళ వార్డు మెంబర్లు ఉన్నారని ఆ విషయాన్ని ఉప సర్పంచ్ వారి దృష్టికైనా తీసుకెళ్లి ఉండాల్సిందన్నారు.నిరంతరం పంచాయతీ అభివృద్ధి,ప్రజల శ్రేయస్సు కోసం పనిచేసే సర్పంచ్ చలపతిపై దుష్ప్రచారం మానుకోవాలని హితవు పలికారు.అనంతరం మరో వార్డు మెంబర్ నాగరాజు మాట్లాడుతూ కురవంక పంచాయతీని అన్నివిధాల అభివృద్ధి చేసిన ఏకైక నాయకుడు పసుపులేటిచలపతి అన్నారు.నిధులు లేకున్నప్పటికీ సొంత నిధులతో పంచాయతీలోని ప్రజల సమస్యలనుఆయనపరిష్కరించారన్నారు. పంచాయతీలో కోట్లాది రూపాయల అభివృద్ధి జరిగిందని,ఎన్నో సంవత్సరాలుగా అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జిని నిర్మించారని,ఇటీవల కాలంలో 39 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. కురవంక పంచాయతీకి చెందిన పసుపులేటి వినోద్ కుమార్ వాస్తవాలు తెలుసుకోవాలని,మీ తండ్రి స్వర్గీయ పసుపులేటి మోహన్ గురించి, ఆయన అవినీతి గురించి వార్డు ప్రజలకు అంతా తెలుసనన్నారు.వార్డులో మౌలిక సదుపాయాలు,కల్పన తాగునీటి పరిష్కారానికి సర్పంచ్ పసుపులేటిచలపతివిశేష కృషి చేశారని కొనియాడారు. ఆయన సమర్థతను గుర్తించి గత స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థిగా ప్రజలు గెలిపించారని గుర్తు చేశారు.కేవలం ఆయనపైబురద జల్లడానికి ఇటువంటి ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఉపసర్పంచ్ భారతి నిజంగా వారం రోజుల క్రితం రాజీనామా చేసి ఉంటే సబ్ కలెక్టర్ అవిశ్వాస తీర్మానానికి ఎందుకు హాజరవుతారని ప్రశ్నించారు.ఇప్పటికైనా సర్పంచ్ పై అసత్య ఆరోపణలు మానుకోవాలని, పంచాయతీఅభివృద్ధికిసహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అనిత,శ్రీనివాసులు, చంద్రిక మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# ఉల్లాసంగా,ఉత్సాహంగా ఉపాధ్యాయ క్రీడా పోటీలు

– హాజరైన మండల విద్యాశాఖ అధికారి ఆర్.రెడ్డిశేఖర్



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు బి.కొత్తకోట మండలంలో మండలస్థాయి ఉపాధ్యాయ క్రీడా పోటీలు శనివారం ఘనంగా నిర్వహించడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి ఆర్.రెడ్డి శేఖర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల శారీరక దారుఢ్యం,మానసిక ఉల్లాసము,క్రీడా స్ఫూర్తి,ఉపాధ్యాయుల మధ్య చక్కటి సహకారము,అవగాహన,క్రమశిక్షణపెంపొందడానికి క్రీడలు దోహద పడుతాయని తెలియజేశారు.టాస్ వేసి క్రికెట్ ప్రారంభించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు భువనేశ్వరి మాట్లాడుతూ మానసిక ఒత్తిడి తగ్గించడానికి,టీమ్ స్పిరిట్,నాయకత్వ లక్షణాలకు క్రీడలు ఎంతో దోహదపడతాయని ఆమె తెలియజేశారు. అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ప్రసాద్ క్రికెట్ తన ప్రాణమని ఈ సందర్భంగా తెలియజేశారు.మండల క్రీడా సమన్వయకర్త తాజ్ బాషా ఆధ్వర్యంలో క్రీడాలు నిర్వహించారు,మండలంలోని యూనియన్ నాయకులు నీలేష్,సోమశేఖర్‌మరియు ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక కార్యక్రమం



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె జూనియర్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థిని విద్యార్థుల స్పెషల్ క్యాంపులో భాగంగా చేపట్టిన సేవా కార్యక్రమం ప్రశంసనీయమని ఎంపీడీవో కార్యాలయం అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ థామస్‌రాజా కొనియాడారు. శనివారం ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు ఎంపీడీవో, ఐకెపి, హౌసింగ్, ఉపాధి హామీ కార్యలయ ఆవరణాలలో పేరుకుపోయిన పిచ్చిమొక్కలు,చెత్తచెదారంశుభ్రంచేశారు. ఈ సందర్బంగా ఏపీవో అంజనప్ప, ఏపీఎంగంగాధర్,హౌసింగ్ ఏఈ సుజాత,కార్యదర్శిశ్రీనివాసరావు లు ఎన్ఎస్ఎస్‌కోఆర్డినేటర్‌చంద్రశేఖర్, విద్యార్థుల శ్రమధానం అభినందనీయ మని ప్రశంసించారు.ఈకార్యక్రమంలోకార్యాలయసిబ్బంది సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణనాయక్, టైపిస్ట్ సురేంద్ర, జూనియర్ అసిస్టెంట్ విజయ్, నాగరాజు, సి.సిలుకత్తినరసింహులు,రమణపద్మావతి,ఖయ్యూం, భాస్కర్ లు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా మారిన రహదారి

మలుపుల వద్ద హెచ్చరిక బోర్డు పెట్టాలంటున్న ప్రజలు
పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు

**వీరబల్లి ,మేజర్‌న్యూస్** : వీరబల్లి మండలం నుండి రాయచోటి రహదారి రోడ్డు మలుపులలో ప్రమాదకరంగా మారింది. ఈ మార్గంలో నిత్యం అక్వాసాగు, హ్యాచరీలు, పరిశ్రమలకు వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తూ ఉంటాయి . ఈ మార్గంలో వాహన దారులకు హెచ్చరికలు బోర్డులు లేక పలు ప్రమాదాలుజరుగుతున్నాయి.ఈమలుపులవద్దగతంలో ప్రాణాలు పోగొట్టుకున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయి అని ప్రజలు తెలిపారు ఇప్పటికైనా ఆర్ అండ్‌బి అధికారుల స్పందించి మలుపుల వద్ద సూచిక బోడ్లు ఏర్పాటు చేయాల్సినఅవసరం ఎంతైనా ఉందని ప్రజలు వాహనదారులు కోరుతున్నారు.



## ఎగువరెడ్డి పల్లెలో వీధిలైట్లు ప్రారంభించిన అరవ శ్రీధర్,ముక్కా వరలక్ష్మమ్మ



**పుల్లంపేట,మేజర్‌న్యూస్ :** టి.కమ్మపల్లి మెయిన్ రోడ్డు నుండి ఎగువరెడ్డిపల్లి వరకు వీధిలైట్లను రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కారూ పానందరెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మమ్మ,ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ ఆదేశాల మేరకు,విద్యుత్ ఏ.ఈ కుమార్ ఆధ్వర్యంలో కరెంట్ తీగలను అమర్చి విద్యుత్ దీపాలు ముక్కా వరలక్ష్మమ్మ,అరవ శ్రీధర్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీధిలైట్లు దాత రిటైట్ టీచర్ కుప్పాల రామకృష్ణయ్యను మరియు వారి తనయుడు శివశంకర్ ను అభినందించారు. వీధిలైట్లును విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి తొందరగా వీధిలైట్లను అమర్చినందుకు ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ ఆరవ శ్రీధర్ కు,ముక్కావరలక్ష్మమ్మకు, ఏ.ఈ కుమార్ కు ఎగురెడ్డిపల్లి గ్రామస్తులు ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పుల్లంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు,ఎక్స్ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్రయ్య నాయుడు, బత్తిన వేణుగోపాల్ రెడ్డి,సింగమాల సాయి గిరీష్ రెడ్డి, రాహుల్‌రెడ్డి,జీ.కే సుబ్బారెడ్డి, తిప్పాయిపల్లి భార్గవ్, సుబ్బరాయుడు నాయుడు, వెంకటాద్రి నాయుడు, శ్రీరాములు నాయుడు యూనిట్ ఇన్చార్జి అణపాల చంద్ర,పోలుప్రేమకుమార్, సింగమల రెడ్డయ్యరెడ్డి, కుప్పాల మల్లి,కొండేటి చెంగయ్య ,పటం చలమయ్య, కుప్పాలసుబ్బరాయుడు, వెంకట రమణ, లక్ష్మయ్య, తరుణ్ మరియు ఎన్.డి. ఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## బోధనాబ్యాస బలోపేతానికే ఉపాధ్యాయులకు క్రీడలు

▪ శారీరక దృఢత్వానికి మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహద పడతాయి ▪ జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం





**సంబేపల్లి, మేజర్‌న్యూస్ :** బోధనభ్యాసాన్ని ఆకర్షణీయంగా మార్చి బలోపేతం చేయడానికి ఉపాధ్యాయులకు క్రీడలు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం తెలిపారు. సంబేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో శనివారం మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ పాఠశాల విద్య శాఖ ఆదేశాల మేరకు ఈనెల 15వ తేదీ నుండి డిసెంబర్ 15వ తేదీ వరకు ఉపాధ్యాయులకు మండల స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పురుష ఉపాధ్యాయులకు క్రికెట్, మహిళా ఉపాధ్యాయులకు త్రోబాల్ పోటీలు నిర్వహిస్తున్నారన్నారు. ఆటల వలన ఉపాధ్యాయులలో శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగవుతుందని అన్నారు. తద్వారా ఒత్తిడిని జయించి విద్యార్థులకు ఉల్లాసంగా పాఠ్య బోధన చేస్తారని తెలిపారు.తద్వారా జట్టు భావన, నాయకత్వ లక్షణాలుకూడాఅభివృద్ధి చెందుతాయన్నారు. మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా శ్రీనివాసులుమాట్లాడుతూమహిళా ఉపాధ్యాయినిల త్రోబాల్ నందు విజయలక్ష్మి-సుమిత టీం డివిజనల్ స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. సంబేపల్లి మండల పరిధిలోని శెట్టిపల్లి, దేవపట్ల, సంబేపల్లి, మోటకట్ల కాంప్లెక్స్ ల పరిధి నుండి పురుష ఉపాధ్యాయులు నాలుగు టీములు క్రికెట్ పోటీలలో పాల్గొనగా కెప్టెన్ ప్రభాకర్ రెడ్డిగా, వైస్ కెప్టెన్‌గా జియాఉల్లా ఉన్న టీం డివిజనల్ స్థాయికి ఎంపిక అయ్యిందని తెలి పారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ దిలీప్ కుమార్, జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్లు అమరనాథరెడ్డి, సోమశేఖర్ రెడ్డి, రవీంద్ర రాజు, ఉపాధ్యాయులు, సిఆర్పిలు పాల్గొన్నారు.

## మహతి ఫార్మసీ కళాశాల – సదుహీరల మధ్య అవగాహన ఒప్పందం

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మహతి కాలేజ్ ఆఫ్‌ఫార్మసీ,కోలార్‌లోని శ్రీ దేవరాజ్ ఉర్స్అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం (ఏం.ఓ.యు) విజయవంతంగా అమలుకి వచ్చింది. ఫార్మాస్యూటిక్స్ డెర్మటాలజీ రంగాల్లో సంయుక్త అధ్యయనాలు, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను బలోపేతం చేయా లనే లక్ష్యంతో ఈ ఒప్పందంపై మహతి ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ పి.కె.ప్రకాష్ రెడ్డి మరియు సదుహీర రిజిస్ట్రార్ డాక్టర్ సి.ముని నారాయణలు శనివారం సంతకాలు చేశారు.ఈ కార్యక్రమంలో



మహతిఫార్మసీకళాశాలఫార్మాస్యూటిక్స్ విభాగాధిపతి డాక్టర్ జి.గోపీ మరియు సదుహీర డెర్మటాలజీ విభాగాధిపతి డాక్టర్ రాజశేఖర్ పాల్గొని రెండు సంస్థలు చేపట్టనున్న సంయుక్త కార్యక్రమాలపై చర్చించారు.ఈ భాగస్వామ్యం ద్వారా నూతన చర్మసంబంధిత ఫార్ములేషన్ల అభివృద్ధి,విశ్లేషణాత్మక మరియు స్థిరత్వ అధ్యయనాలు,క్లినికల్ మూల్యాంకనాలు,ఫ్యాకల్టీ – విద్యార్థి మార్పిడి,పరిశోధన వర్క్ షాప్‌లు వంటి అనేక అకాడెమిక్ – పరిశోధనా కార్యాచరణలు అమలులోకి రానున్నాయి. ఫార్మాస్యూటిక్స్ డెర్మటాలజీ నైపుణ్యాల సమన్వయం ప్రయోగాత్మక క్లినికల్ పరిశోధనలను మరింత ముందుకు నడిపి,కొత్త థెరప్యూటిక్ పరిష్కారాల అభివృద్ధికి దోహదం చేస్తుందని అంచనా.మహతి విద్యాసంస్థల చైర్మన్ బి.అమరనాథ రెడ్డి మరియు సెక్రటరీ శ్రీవాణి ఈ ఏం.ఓ.యు రెండు సంస్థలకు శాస్త్రీయ పురోగతికి కొత్త అవకాశాలు తెరుస్తూ, విద్యార్థులు మరియు పరిశోధకులకు విలువైన వేదికగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు

## వైకాపా భూ బకాసురుల భరతం పడతాం

– నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు.శుక్రవారం నాడు స్థానిక పార్టీ కార్యాలయం నందు చమర్తి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించినియోజకవర్గ వ్యాప్తంగా ఆరు మండలాల నుంచి దాదాపు 60కి పైగా అర్జీలను ఆయన స్వీకరించారు.పెద్ద ఎత్తున ఒంటిమిట్ట మండలానికి చెందిన పెన్న పేరూరు మరియు మంటపం పల్లె గ్రామ ప్రజలు వైకాపా నేతల చెరనుంచి మా భూములు మాకు ఇప్పించాలని,అన్నదాత సుఖీభవ డబ్బులు కూడా మాకే అందుతున్నప్పటికీ,భూముల్లోకి మమల్ని వైకాపా నాయకులు పోనివ్వకుండా అడ్డు పడుతున్నారని చమర్తి వద్ద ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం రాజంపేట ప్రాంతాలకు చెందిన వరదయ్య గారి పల్లె గ్రామస్తులు భూ సమస్యలపై అర్జీలు అందజేశారు.నియోజకవర్గ వ్యాప్తంగా వైకాపా నేతల భూ ఆక్రమణలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించి బాధితులకు న్యాయం చేస్తానని చమర్తి జగన్ మోహన్ రాజు హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా చమర్తి జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ ప్రజాదర్బార్ లో వచ్చిన సమస్యలను ఆయా శాఖల అధికారులు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని,లేదంటే ఆ సమస్యపై అవగాహన



కల్పించాల్సినబాధ్యత సంబంధిత అధికారులదేనని ఆయనతేల్చిచెప్పారు.ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట క్లస్టర్ ఇంచార్జ్ టి ఈశ్వరయ్య తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు జి శ్రీనివాస్ రెడ్డి. ఒంటిమిట్ట యూనిట్ ఇన్చార్జి చంద్రపాల్. ప్రతాప్ సురేష్ పెద్ద ఎత్తున మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత గర్భకోశ పశువైద్య శిబిరానికి విశేష స్పందన

– హాజరైన తంబళ్లపల్లె పశుసంవర్ధక ఏడి డాక్టర్ సుమిత్ర



**పెద్దమండ్యం,మేజర్‌న్యూస్ :** మండలంలోని చెరువుకిందపల్లెలో శనివారం జరిగిన ఉచిత గర్భకోశ పశువైద్య శిబిరానికి విశేష స్పందన లభించినట్లు మండల పశువైద్యాధికారి డాక్టర్ ఉస్మాన్ తెలిపారు.ఉదయం పశు వైద్యశిబిరం తంబళ్లపల్లె ఏడి డాక్టర్ సుమిత్ర ప్రారంభించారు.జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 42 పాడి పశువులకు గర్భకోశ వ్యాధులకు,91 పశువులకు బూటాక్స్ పిచికారి,52 దూడలకు నట్టల నివారణ మందు పశువైద్య నిపుణులు డాక్టర్ ఉస్మాన్ డాక్టర్ విక్రమ్ రెడ్డి,డాక్టర్ చరిత నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భకోశ వ్యాధుల పట్ల రైతులు జాగ్రత్తలు పాటించాలన్నారు.పాడి ఆవులకు గర్భకోశానికి సంబంధించిన జబ్బులు సంభవించినప్పుడు పశువైద్యులను సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో పశువైద్య సహాయకుడు మధు,అనిమల్ హస్బెండ్రీ అసిస్టెంట్స్,గోపాల మిత్రలు పాడిరైతులు పాల్గొన్నారు.

## వైయస్ భారతి రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డి

మండలంలో రేకిత్తిస్తున్న గుసగుసలు



**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు వైసీపీ సీనియర్ నాయకులు, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి శుక్రవారం రాత్రి మాజీ సిఎం రాజశేఖరరెడ్డి తనయుడు వైఎస్సార్ సిపి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సతీమణిని బెంగళూరు ఎలహంక నందు వైయస్ భారతి రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసినట్లు కొంత మంది వైసీపీ నేతలు ద్వారా తెలిసింది. అనంతరం నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలపై చర్చించినట్లు సమాచారం కూడా లేకపోలేదని మండలంలో గుసగుసలు మొదలయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న అదే పార్టీలో ఉన్న కొందరికి మింగుడు పడటం లేదని నియోజకవర్గంలో కొంత మంది ద్వారా తెలిసింది.ఆమెను ఎందుకు కలిసారోనని మండలంలో కూడా చాలా రకాలుగా కొంతమందికి అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వారికి నిజాలు తెలిసేంతవరకు నిద్రాహారాలు పట్టవని అభిప్రాయపడుతున్నారు.

## ప్రమాద స్థితిలో ఉన్న విద్యుత్ స్తంభాలు

**పెనగలూరు,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పెనగలూరు మండలం ఇండ్లురు గ్రామంలో ఉన్న పాత విద్యుత్ స్తంభాలు ఎప్పుడో 40 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసి ఉన్నారని అవే ఇప్పుడు కొన్నిచోట్ల ప్రమాద స్థితిలో ఉన్నాయని కరెంట్ లైన్లు మరీ కిందికి ఉన్నాయని కొన్ని స్తంభాలు దెబ్బతిని ఉన్నాయని వర్షాకాలం కావున ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నదని కావున విద్యుత్ శాఖ వారు పాత కరెంటు స్తంభాలు మార్చి వాటి స్థానంలో కొత్త స్తంభాలు ఏర్పాటు చేయాల్సిందిగా గ్రామ ప్రజలు కోరుతున్నారు.



# ఒంటిమిట్టలో మాత్రమే పున్నమి రాత్రుల్లో శ్రీ సీతారాముల కళ్యాణం

## ఒంటిమిట్ట కోదండ రామాలయ ప్రధాన అర్చకులు శ్రీ వీణ రాఘువాచార్యులు




**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్ :** ఆకాశవాణి, కడప కేంద్రం. ఈనాటి సూక్తి రత్నావళి కార్యక్రమంలో శ్రీ వీణా రాఘువాచార్యులు సూక్తులు వింటారు.శ్రీ రామ జయ రామ జయ జయ రామ.ఈరోజు ముఖ్యంగా ప్రపంచవ్యాప్తంగా శ్రీరామనవమి రోజు మధ్యాహ్నం 12 గంటలకు కళ్యాణం జరుగుతుంటుంది. మన భద్రాచలం కావచ్చు, ఎక్కడైనా సరే దేవాలయాల్లో. కానీ, ప్రత్యేకంగా ఒక ఒంటమిట్టలో మాత్రమే వెన్నెల రాత్రుల్లో... చతుర్దశి రాత్రి వెన్నెల కళ్యాణం జరుగుతుంది.?దానిమీద చాలామందికి... మనం చూస్తున్నాము కాకినాడ, విజయవాడ, బాపట్ల, ఇట్లా చెన్నై... అందరు భక్తులు వస్తుంటారు కదా, అందరికీ ఒక సందేహం. ఎందుకు ఇక్కడ అనేది విశేషం. దాని గూర్చి మనము చెప్పుకుంటే... మామూలుగా మన పెద్దల ద్వారా విన్న విషయాన్ని, అంటే జానపదుల ద్వారా విషయాన్ని మనం వ్యక్తీకరిస్తున్నాం. రాములవారు మధ్యాహ్నం 12 గంటలకు, నవమి రోజు జన్మించినప్పుడు దేవతలందరూ ఉన్నారని, సూర్యుడు అందరూ ఉన్నారు. ఆ యొక్క వేడుకల్లో సూర్యాస్తమయం 6:00 - 6:30 కు జరిగేనని తప్ప, ఇంకనూ సూర్యుడు అక్కడే ఉండడం ద్వారా చంద్రుడు “నేను లేనే” అనే బాధతో... శ్రీరాముని యొక్క జననం టైంలో నేను లేననే ఒక మనోవేదనతో ఉన్నప్పుడు, రాములవారు గ్రహించి, “సరే, నీ కోసం రా రామచంద్రుడు అని పేరు పెట్టుకోవడం” అని చెప్పడం జరిగింది.?అని అయినప్పటికిని చంద్రుడిలో మార్పు రాలేదు. “సరే, నీ కోసం నేను ద్వాపర యుగంలో రాత్రి 12 గంటలకు జన్మిస్తాను” అని చెప్పడం జరిగింది. అప్పటికిని మార్పు రాలేదు. “సరేనని నీ కోసం ఒంటిమిట్టలో వెన్నెల రాత్రుల్లో నేను కళ్యాణం జరిపించుకుంటాను” అని చెప్పడం ద్వారా 16 కళలు శోభిల్లు చార్ చంద్రుడిలో. అది ఒక కారణమైతే...?సాంప్రదాయబద్ధంగా కన్యాదానం చేయించేవాళ్ళు వివాహం చేయడం సాంప్రదాయం. అట్లాగా ఇక్కడ సీతాదేవి చంద్ర వంశము, వాళ్ళు కళ్యాణం చేస్తున్నారు కాబట్టి, వాళ్ళకు అనుకూల సమయం అదని, అక్కడ వెన్నెల రాత్రిలో కళ్యాణం జరగడం, రాములవారి సూర్య వంశమని... అంటే సూర్యుడు ఆరోగ్య ప్రదాత అని.?”ఆదిదేవ నమస్తుభ్యం ప్రసీద మమ భాస్కర, దివాకర నమస్తుభ్యం ప్రభాకర నమోస్తుతే” అని సూర్య భగవానుడు ఆరోగ్య ప్రదాత. చంద్రుడు మనకు మానసికంగా ఆరోగ్యాన్ని ఇస్తాడట. మనసుకు ప్రతీక చంద్రుడు అని. అందుకే వెన్నెల రాత్రుల్లో ఆ నీరు ప్రవహిస్తూ కొండల్లో వనమూలికల ద్వారా ఒక వైబ్రేషన్ వచ్చేసి మనకు ఆ నీళ్ళల్లో ఒక శక్తి వస్తుంది.ఆశక్తి చంద్రుని ద్వారా వస్తుంది. అందుకే ఆ చంద్రుడు మనకు మానసికమైన ఆరోగ్యాన్ని ఇచ్చేవాడు, సీతాదేవి చంద్ర వంశం కాబట్టి మనకు ఈ సూర్య చంద్రుల యొక్క అనుగ్రహం కలగాలని ఆ వెన్నెల రాత్రుల్లో మనం తిలకించడం ద్వారా అనాదిగా ప్రతి ఒక్కరు ప్రపంచవ్యాప్తంగా ఎవరైనా సరే ఒంటిమిట్ట కళ్యాణాన్ని తిలకించాలి, వెన్నెల రాత్రుల్లో అనేది ప్రతి ఒక్కరి భావన.?ఈ విధంగా పురాణాల్లో కాశీకి జీవితంలో ఒకసారి పోవాలి అనుకుంటారు, పూర్వకాలం వింటుంటాం. ఆ విధంగా ఒంటిమిట్ట కళ్యాణాన్ని తిలకించాలి. ఒంటిమిట్ట కళ్యాణం నభూతో నభవిష్యతి లాగా అద్భుతంగా నిర్వహిస్తుంటారు. అందులో ఈ మధ్య తిరుమల తిరుపతి దేవస్థానం వచ్చినాక అద్భుతంగా కళ్యాణాన్ని లైవ్ ఇస్తూ చేస్తున్నారు. మనం రేడియోలో గాని చూస్తున్నాము, ఈ యొక్క లైవ్ ప్రోగ్రామ్స్.ఈ విధంగా భగవంతుడు అందరి జీవితాల్లో ముదుపులుగా వర్ధిల్లాలని, ఆకాశవాణి ప్రతి కుగ్రామంలో గాని పొలం పనులు చేసుకునే వాళ్ళు గాని, కొందరు గాజులు అమ్మే వాళ్ళు గాని, చెట్టు కింద ఉయ్యాల ఊపుకుంటూ వాళ్ళు తొట్టి కట్టుకొని, అందరూ గాని రేడియో పెట్టుకొని ప్రసంగాలు వింటూ... వాళ్ళ జీవితాల్లో వాళ్ళకి ఒక ఉత్సాహం వస్తుంది. ఈ యొక్క ఆకాశవాణి యొక్క సేవలు దేదీప్యమానంగా మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లాలని కోరుకొనుచూ...?ఓం నమో నారాయణాయ.. నమో భగవతే వాసుదేవాయ.అనౌన్సర్‌బీవీరింతవరకు సూక్తి రత్నావళి కార్యక్రమంలో సూక్తులు వినిపించిన వారు శ్రీ వీణ రాఘువాచార్యులు.

# కర్నూలు వద్ద అదుపు తప్పిన శివాజీ ట్రావెల్స్ ప్రైవేట్ బస్సు

- తృటిలో తప్పిన పెనుప్రమాదం
- అర్ధరాత్రి తీవ్ర భయాందోళనకు గురైన ప్రయాణికులు
- అతివేగమే ప్రమాదానికి కారణమని పలువురు వెల్లడి




**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** మదనపల్లి నుండి హైదరాబాదుకు వెళ్తున్న శివాజీ ట్రావెల్స్ బస్సు అర్ధరాత్రి 1.30 గంటల సమ యంలో కర్నూల్ వద్ద అదుపు తప్పి డివైడరును డీ కొట్టడం జరిగిందని బస్సులో మదనపల్లి నుంచి హైద రాబాద్ వెళుతున్న ప్రయాణికులు తెలి పారు.ఈ సంఘటన తీవ్ర భయాందోళనకు గురిచేసిందని పేర్కొన్నారు.అర్ధరాత్రి నిద్ర మత్తులో ఉన్న సమయంలో జరిగిన ప్రమాదం ప్రాణాలు తీసేంత పని చేసిందని పేర్కొన్నారు.ఈ సమ యంలో బస్సు వేగం వంద నుండి 130కి పైగా ఉందని వారు తెలిపారు.ఇటీవల కాలంలో జాతీయ రహ దారులపై జరుగుతున్న ఘోర రోడ్డు ప్రమాదాలు చెవిచూస్తున్న వాటి నుంచి ట్రావెల్స్ నిర్వాహకులు గుణపాఠం నేర్చుకోకపోవడం బాధాకరమన్నారు.అర్ధరాత్రి జరిగిన ఈ సంఘటన నుండి తృటిలో పెనుప్రమాదం తప్పిందని,లేదంటే జరిగే పరిణామాలను ఊహించుకోలేమని వారు పేర్కొన్నారు.అర్ధరాత్రి సమయాల్లో జరుగుతున్న ఇలాంటి సంఘటనలపై అధికారులు ప్రభుత్వం పాలకులు స్పందించి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేశారు .ప్రమాదానికి అతివేగమే కారణమని బస్సు ప్రయాణికులు వెల్లడించారు.

# తంబళ్లపల్లి నియోజకవర్గ అభివృద్ధికి రూ.వెయ్యి కోట్లు కేటాయించాలి

## - సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మహేష్ డిమాండ్




**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తంబళ్లపల్లె నియోజకవర్గ కార్యవర్గ సమావేశం శనివారం ఎస్.బషీర్ ఖాన్ అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో జరిగింది.ఈ కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ అన్నమయ్య జిల్లా కార్యదర్శి పి.మహేష్,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోపు.కృష్ణప్పలు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తంబళ్ళపల్లి నియోజకవర్గం విద్య,వైద్యం,పారిశ్రామిక రంగాలలో పర్యాటక రంగాల్లో వెనుక బాటుతనం,నిర్లక్ష్యం,నిరుద్యోగం గణనీయంగా పెరిగిందని,ఈ నియోజకవర్గంలోనే అభివృద్ధి అనేటువంటిది రెండు పార్టీల మధ్య కుమ్ములాటగా తయారైందని,తంబళ్లపల్లె నియోజకవర్గంలో అభివృద్ధి ఆమడదూరంలో సామాన్య ప్రజానీకం,పేద ప్రజలు,బడుగు,బలహీన వర్గాలు రైతులు కార్మికులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని,ఈ ప్రాంతంలో పొట్టకూటి కోసం పక్క రాష్ట్రాలకు వలస పోతున్నారని,ఈ వలసల నివారణ కోసం, ఉపాధి కల్పన కోసం ఈ నియోజకవర్గంలో ఉన్నటువంటి హార్సిలీహిల్స్ పర్యాటక రంగంగా అభివృద్ధి చేసి,ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ఈ నియోజకవర్గంలోని తంబళ్ళపల్లె,మొలకలచెరువు,బి.కొత్తకోట మండలాలలో పరిశ్రమలు ఏర్పాటు చేసి తద్వారా నిరుద్యోగ సమస్యను పరిష్కారం చేయాలని,ఉపాధి కల్పించాలని వారు డిమాండ్ చేశారు.తంబళ్లపల్లి నియోజకవర్గం అనునిత్యం కరువు కాటకాలతో కొట్టుమిట్టాడుతున్నటువంటి నియోజకవర్గమని,వర్షపాతం అతి తక్కువ ఉన్న ప్రాంతమని,రాష్ట్రంలోనే వెనకబడ్డ ప్రాంతంగా తంబళ్లపల్లి నియోజకవర్గం ఉన్నదని,ఈ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం పరిశ్రమలు ,విద్యా సంస్థలు,బి.కొత్తకోటలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల,ఆర్టీసీ డిపో ఏర్పాటు చేయాలని, అలాగే మొలకలచెరువు మండలంలో ప్రభుత్వ స్వాధీనంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, తంబళ్లపల్లె,పెద్దమండెం మండలాలకు గిరిజనులకు ఉపాధి కల్పించడానికి డిఆర్‌డిఏ,ఎస్సీ కార్పొరేషన్ సంయుక్తంగా ఉపాధి కల్పన కొరకు ఈ ప్రాంతంలో గిరిజన అభివృద్ధికి జనుపనార పరిశ్రమ,వేరుశనగ పరిశ్రమ నెలకొల్పాలని, బి.కొత్తకోట,కురబలకోట ప్రాంతాలలో టమోటా ఆధారిత పరిశ్రమ నెలకొల్పాలని,ఈ ప్రాంతంలో వేరుశనగ అత్యధికంగా సాగు అవుతున్నదని, వీటికి సంబంధించి ప్రభుత్వ రంగంలో పరిశ్రమలు నెలకొల్పాలని,ఉపాధి కొరకు ఈ ప్రాంతం నుంచి వలసల నివారణ చేయాలని నిరుద్యోగులకు ఉద్యోగ,ఉపాధి కల్పన కొరకు వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు నెలకొల్పాలని, తద్వారా రైతాంగానికి పండించిన పంటకు గిట్టుబాటు ధర,నిరుద్యోగులకు ఉపాధి కల్పన,ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయని, ఈ ప్రాంత సమగ్ర అభివృద్ధి కొరకు బి.కొత్తకోట,మొలకలచెరువు,తంబళ్లపల్లి ప్రభుత్వ పిహెచ్ సి ఆసుపత్రులలో మెరుగైన వసతులు కల్పించి పేదలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని,మదనపల్లిలో ప్రభుత్వ స్వాధీనంలో మెడికల్ కళాశాలను నెలకొల్పాలని తద్వారా ఈ ప్రాంతంలో ఉన్న వైద్యవిద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థులు ప్రభుత్వ వైద్య కళాశాల ద్వారా తమ ఆశలు నెలకొల్పడానికి ఆస్కారం ఉంటాదని వారు కొనియాడారు.ఈ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కొరకు,భూ సమస్యల పరిష్కారం కొరకు,ఇండ్ల స్థలాల పరిష్కారం కొరకు,సాగుభూమి కొరకు,సాగు- తాగునీరు కొరకు రాజీలేని పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపు నిచ్చారు.ఈ కార్యవర్గ సమావేశంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎస్.మనోహర్ రెడ్డి,నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు కే.అంజనప్ప,జి.రఘునాథ్,ఎం.అషరష్ పల్లి,పి.నారాయణస్వామి ,నిజాముద్దీన్, హరి కుమార్,తంబయ్య శెట్టి,జవహర్ బాబు తదితరులు పాల్గొన్నారు.